నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | ఆగస్టు 25. 2024 | www.navatelangana.com

ప్రముఖ వైద్యుడు మోహన్‌రెడ్డి సతీమణి మృతి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ ప్రముఖ వైద్యుడు, లయన్స్ పాస్టు డిస్టిక్ గవర్నర్ డాక్టర్ యానాల మోహన్ రెడ్డి సతీమణి యానాల శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గత మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శాంతమ్మను హైదరాబాదులోని యశోద హాస్పిటల్‌లో చేర్పించి వైద్య సేవలు అందిస్తున్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శాంతమ్మ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

గంజాయి రవాణా చేస్తున్న నలుగురి అరెస్టు

- డీఎస్పీ కే.శివరాం రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ క్లాక్‌టవర్

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి 820 కేజీల గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ కే శివరాం రెడ్డి తెలిపారు. నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపైన రెండు కార్లలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు సీఐ శాలిగౌరారం తిప్పర్తి ఎస్ఐ వారి సిబ్బంది మరియు జిల్లా టాస్క్‌ఫోర్స్ సిఐ రమేష్ బాబు ఎస్ఐలు మహేందర్ రామకృష్ణ వారి సిబ్బంది యుక్తంగా శనివారం తనిఖీ చేయగా గంజాయి భారీగా పట్టుబడినట్టు తెలిపారు. నలుగురు దుండగులను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నేరస్థులు అరెస్ట్ చేసిన శాలిగౌరారం సిఐ కె కొండల్ రెడ్డి తిప్పార్తి ఎస్ఐ డి రాజు ఇబ్బంది రాజు, ముజీబ్, ను మరియు జిల్లా ట్రాన్స్‌ఫర్ట్ సిఐ రమేష్ బాబు, ఎస్ఐలు మహేందర్, రామకృష్ణ,వారి సిబ్బంది నల్గొండ ఎస్పీ శరత్చంద్ర పవార్ అభినందించారు.

అధైర్యపడొద్దు..అందరికీ రుణమాఫీ చేస్తాం

- ఉమ్మడి జిల్లాలో రూ.2810 కోట్లు మాఫీ
- కొత్తగా రూ.90 కోట్లు రుణాలు మంజూరు
- 6 కొత్త కేంద్ర సహకార బ్యాంకులు ఏర్పాటు కు ప్రతిపాదనలు
- విలేకర్ల సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల లోపు పంట రుణాలన్నింటిని మాఫీ చేస్తామని,ఎవరూ అధైర్యపడొద్దని డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,37,779 మందికి 2810 కోట్లు రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక రుణమాఫీలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. నల్గొండ జిల్లాలో మొదట విడతలో 84,906 మంది రైతులకు రూ.465 కోట్లు, రెండవ విడతలో 52,334 మంది రైతులకు రూ.512 కోట్లు, మూడవ విడతలో 36,496 మందికి రూ.446 కోట్లు, సూర్యాపేట జిల్లాలో మొదట విడతలో 56,295 మందికి రూ.280 కోట్లు, రెండవ విడతలో 26,376 మందికి రూ.250 కోట్లు, మూడవ విడతలో 17,950 మందికి రూ.306 కోట్లు,యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదట విడతలో 36,483 మందికి 200 కోట్లు, రెండవ విడతలో 17,909 మందికి రూ.176 కోట్లు, మూడవ విడతలో 9995 మందికి 165 కోట్లు మాఫీ అయ్యినట్లు తెలిపారు. డీసీసీబీ పరిధిలో 5289 వేల మంది రైతులకు 499 కోట్లు మాఫీ కావాల్సి ఉండగా 52,707 మంది రైతులకు 280 కోట్లు మాఫీ అయినట్లు తెలిపారు.కొన్ని సాంకేతిక కారణాల రిత్యా కొంతమందికి రుణమాఫీ కాలేదని వారందరికీ కూడా వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు.కొన్ని రైతులకు ఆధార్ కార్డు రేషన్ కార్డులు తప్పులు ఉండడం వల్ల రుణమాఫీ కాలేదని వాటిని సరిచేసి రుణమాఫీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు 10 సంవత్సరాల అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం 19,000 కోట్లకు 7000 కోట్లు మాత్రమే మాఫీ చేసిందని ఆ మాఫీ కేవలం వడ్డీకే సరిపోయిందని విమర్శించారు ఎన్నికల ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 7, 8 నెలలలోనే రెండు లక్షల లోపు రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు. కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా గతంలో లక్ష రూపాయల వరకు రుణాలు ఇచ్చారని దానిని లక్షన్నర వరకు పెంచామని తెలిపారు. ఈ సీజన్‌లో 90 కోట్లు రుణాలు అందించేందుకు నిధులు మంజూరు చేశామన్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొత్తగా 11 కేంద్ర సహకార బ్యాంకు ఏర్పాటు చేసినందుకు ప్రతిపాదనలు పంపమని అందులో దామరచర్ల సంస్థ నారాయణపురం ఆత్మకూరు ఎం, తిప్పర్తి, గరిడేపల్లిలలో మంజూరు లభించిందన్నారు. మిర్యాలగూడ అర్బన్, చిలుకూరు, నాంపల్లి, చింతపల్లి, ఆత్మకూరుఎస్ మండలాల్లో బ్యాంకులో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలలో ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, చలపతిరావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీ కాక రైతులు బ్యాంకులు వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బ్యాంక్ అధికారులు రైతులకు సరైన సమాధానాలు చెప్పకుండా దాటవేస్తున్నారని పేర్కొన్నారు. రుణమాఫీలో 31 సాంకేతిక సమస్యలు ఆటంకం అవుతున్నట్టు వ్యవసాయ శాఖ గుర్తించిందన్నారు. తెల్ల రేషన్ కార్డు నిబంధనను ఎత్తివేయాలని, రెండు లక్షల పైనున్న రుణానికి ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు ఒంటెపాక కృష్ణ, జిల్లా ఉపేందర్, పాలడుగు పరమేశ, ఎరుకలి అంజయ్య పాల్గొన్నారు.

అండర్ పాసింగ్ ఎంట్రన్స్‌లను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్ల రోడ్డు నిర్మాణం చేస్తుండడం వల్ల చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి ప్రజలు రాకపోకలు జరపడానికి అండర్ ప్రాసెసింగ్ ఎంట్రెన్స్ దారి ఎగ్జిట్ దారులను ఏర్పాటు చేయాలని శనివారం వెల్మినేడు మండల సాధన సమితి గౌరవ అధ్యక్షులు దేశబోయిన నరసింహ అన్నారు. వెలిమినేడు గ్రామ పరిధిలో సుమారు 14 ఫార్మా కంపెనీలు ఉండడంవల్ల ఈ కంపెనీలకు వచ్చి వెళ్లే వాహనాల వల్ల పిట్టంపల్లి కమాన్ యూటర్న్ వద్ద అధికంగా ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుండడం వల్ల ప్రమాదాలను నివారించడానికి రెండు అండర్ పాస్ లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆయన కోరారు.

పారిశుధ్య లోపం.. పడమటితాళ్లకు శాపం



- ఇన్‌చార్జి కార్యదర్శితోనే కాలమెళ్లదీస్తున్న అధికారులు
- స్పెషలాఫీసర్ల పాలనతో కుంటుపడుతున్న పారిశుధ్యం
- చెత్తాచెదారంతో కంపుకొడుతున్న పల్లెలు

నవతెలంగాణ-చండూరు

వర్షాకాల దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్య లోపంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో మురుగు రోడ్లపైకి వచ్చే పరిస్థితులున్నాయి. మండలంలోని పడమటితాళ్ల గ్రామపంచాయతీ పరిధిలో గత కొంత కాలంగా పనిచేసిన పంచాయతీ కార్యదర్శి బదిలీపై వెళ్లడంతో మరో కార్యదర్శికి ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇచ్చారు. దీంతో రెండు గ్రామాలు కావడంతో గ్రామాల పర్యవేక్షణ కొరవడింది. అదేవిధంగా వర్షాకాల నేపథ్యంలో గ్రామపంచాయతీలో పారిశుధ్య సేవలు లోపిస్తున్నాయి. రోడ్లపై ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోవడంతో దుర్వాసన వేద జల్లుతోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి దయనీయంగా మారిందని చెప్పుకోవచ్చు. పారిశుధ్య లోపంతో మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వచ్చే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్యం తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రభలుతున్న విష జ్వరాలు..

గ్రామంలో పారిశుధ్యంలోపం వల్ల 12 మందికి పైగా టైఫాయిడ్ జ్వరం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. మండల కేంద్రానికి వచ్చిచికిత్స తీసుకుంటున్నారు. మరికొందరు మెరుగైన వైద్యం కోసం నల్గొండకు వెళ్తున్నారు. డ్రైనేజ్ కాలువలు నిండిపోవడంతో ఇళ్లలో వచ్చే మురుగునీరు అస్తవ్యస్తంగా ఉన్నాయి. అధికారులు కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదంట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాన్ని అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆ గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు చేసి రోగులను గుర్తించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పారిశుధ్య సమస్యలు ఉన్నాయి: చిరంజీవి (గ్రామస్తుడు)



మా గ్రామంలో పారిశుధ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయి మోరీలలో డ్రెయినేజీ పేరుకుపోయింది. అక్కడ కంపు కొడుతుంది. అధికారులకు ఎవరు చెప్పినా పట్టించుకోవడం లేదు. బ్లీచింగ్ కూడా చల్లడం లేదు, ఊర్లో జ్వరంతో చాలామంది బాధపడుతున్నారు.

త్వరగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి:గాలెంక రాంబాబు(బీఆర్ఎస్ నాయకులు)



గ్రామాలలో ప్రత్యేక అధికారుల పరిపాలన కొరబడింది. గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు, సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయి. సమస్యలు పెరకపోతున్నాయి. వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి. సర్పంచుల ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. నిధులు మంజూరైనప్పటికి కూడా చండూరు నుండి పడమటి తాళ్ల గ్రామానికి బీటీ రోడ్డు ఏర్పాటు ఇంతవరకు కాలేదు.

డ్రయినేజీ కాల్వలను శుభ్రం చేయిస్తాం

ఎంపీఓ, ఇన్‌చార్జి ఎంపీడీఓ మాధవరెడ్డి

గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం సెక్రెటరీ ద్వారా గ్రామంలో బ్లీచింగ్ చల్లించి, మురికి కాలువలు అన్ని క్లీన్ చేయిస్తాం, ఏప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తాం అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి.

వృకాస రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాన-చిట్యాల

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఆగస్టు 26,27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. శనివారం నేరడలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవడం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న నేటికీ ఎన్నికల వాగ్దానం అమలుకు నోచుకోలేదని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం చిట్యాల మండల అధ్యక్షులు కల్లూరు కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు రెడపాక మల్లయ్య, సహాయ కార్యదర్శి లోడే విష్ణు, రైతు సంఘం అధ్యక్షులు లడే రాములు, కల్లూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పల్టీకొట్టి యువ రైతు మృతి

నవతెలంగాణ-నిడమానూరు



వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాద వశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టి యువ రైతు మృతి చెందిన ఘటన మండలంలోని తుమ్మడం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై గోపాల్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోలీ శోభన్‌బాబు (35) తనకున్న వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ తన ట్రాక్టర్ తో కిరాయి పనులు నిర్వహిస్తుంటాడు. గ్రామానికి చెందిన సిద్ధావంగు సైదులు వ్యవసాయ భూమి లో కరిగట్టు చేసేందుకు శనివారం ట్రాక్టర్ తో పనులు చేస్తుండగా పొలం లో ట్రాక్టర్ దిగబడి పోయింది. దింతో ట్రాక్టర్ ని బయటకు తీసేక్రమంలో ఫుల్ వీల్స్‌కి ఒక కర్రను కట్టి హై స్పీడ్ రేస్ ఇవ్వడం తో ట్రాక్టర్ ఒక్కసారిగా పాల్టీ కొట్టడంతో వాహనం పై నుండి కింద పడిన వ్యక్తి పై ట్రాక్టర్ తిరగబడి మట్టిలోకి కూరుకు పోయాడు.గమనించిన స్థానికులు వెంటనే జేసీబీ సాయంతో ట్రాక్టర్‌ను తొలగించి మృతదేహాన్ని బయటకు తీశారు.మృతుడికి భార్య ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు మృతడి భార్య గోలీ రాధ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆదర్శ కమ్యూనిస్టునాయకుడు రాచమల్ల

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చిట్యాల



నిరంతరం పేదల హక్కుల కోసం పనిచేసిన రాచమళ్ళ రాంచంద్రం ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన రాచమల్ల రామచంద్రం సంతాప సభకు ఆయన హాజరై మాట్లాడారు. అమరజీవి నర్రా రాఘవరెడ్డి సలహా మేరకు శివనేనిగూడెం-వట్టిమర్తి గ్రామ సర్పంచిగా 27 సంవత్సరాల పాటు ఏకగ్రీవ సర్పంచ్‌గా సేవలందించారని తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన రామచంద్రం నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచారని కొనియాడారు. చివరిశ్వాస వరకు ఎర్ర జెండా మోసిన రామచంద్రం జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శప్రాయమని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నార్కట్‌పల్లి చిట్యాల కొన్ని గ్రామాలలో పార్టీ నిర్మాణం కోసం వ్యవసాయ కార్మికుల పేదల హక్కుల కోసం నిరంతరం పనిచేసిన నాయకులు రామచంద్రం అని అన్నారు. చదువు తక్కువ అయినా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల జీవితాలను చదివారని చెప్పారు వట్టిమర్తి గ్రామంలో ఉన్నత పాఠశాల ఏర్పాటు కోసం మంచినీరు రోడ్లు కరెంటు సౌకర్యం కోసం పలు సదుపాయాలు కల్పించడమే కాకుండా రైస్ మిల్లుల నిర్మాణం కే ఎం సి ఎల్ కంపెనీ నిర్మాణ అనుమతులు ఇచ్చి గ్రామ అభివృద్ధికి దోహదపడినారని వారి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య జిట్ట సరోజ, ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు , బొజ్జ చిన వెంకులు,మల్లం మహేష్, మండల కార్యదర్శులు ఆరూరి శ్రీను చెరుకు పెద్దులు, మండల నాయకులు శీలా రాజయ్య, పామనుగుళ్ళ అచ్చాలు,రాచకొండ శ్యాంసుందర్, చింతపల్లి బయన్న, పోలా పెద్దయ్య, చింతపల్లి కృష్ణయ్య, బూరుగు శ్రీను, రామచంద్రం కుమారుడు శేఖర్, ఇతర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించి, పర్యావరణ అనుమతివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో చౌరస్తా వద్ద కొనసాగుతున్న 5వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్నగూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డీపీఆర్‌ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పి దానికి పాల్పడిందని విమర్శించారు. మునుగోడు, దేవరకొండ ప్రాజెక్టు లకు పర్యావరణ అనుమతులు, అటవీ శాఖ అను మతులు ఇవ్వాలని. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తరహా మా ప్రాంతాల కూడా అన్ని అను మతులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కెవిఎస్ రాష్ట్ర సభ్యులు బుట్ట శివకుమార్ సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, వల్లూరి శ్రీశైలం ,టేకుమట్ల కృష్ణ ,రాచమల్ల వెంకటరెడ్డి ,పరస పోయిన యాదగిరి ,విశ్వనాథ చారి, పెదగాని నరసింహ, కర్నాటి వెంకటేశం ,ముసుగు బుచ్చిరెడ్డి ,చెన్నయ్య ,యాదయ్య ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ప్రజలు పంట రుణంగా తీసుకున్న అప్పు నుండి ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నేడు ప్రభుత్వం దశలవారీగా రుణమాఫీ చేస్తానని చెప్పానే ప్రజలను అనేక రకమైన ఆంక్షలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కార్యదర్శి, మన్యం బిక్షం మాట్లాడుతూ ప్రజల ఇబ్బందుల్ని, పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, రైతులు పంట వేసుకోవాలంటే ప్రభుత్వం వైపు, అధికారుల వైపు ఎదురుచూసే పరిస్థితి వచ్చిందని ఇప్పటికీ కాలువల ద్వారా నీటిని విడుదల చేయకపోవడం ద్వారా రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కోటప్పమ్మ తడి కాలువను వెంటనే పూర్తి చేయడానికి నిధులు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్, జంజరాల ఉమా, పోకల శశిధర్, సిపిఎం మండల నాయకులు కోట్ల గోవర్ధన్ రెడ్డి, నలపరాజు యాదయ్య, సంకోజు శరత్, దొడ్డబోయిన లింగరాజు, కన్నెబోయిన శంకర్, వల్లపు రెడ్డి సైదిరెడ్డి, తిరుమల మధు, దండపల్లి సైదులు, కస్పరాజు వెంకన్న, రొట్టెల సైదులు, ఏపూరి సందీప్, జానయ్య లింగయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- ఎస్పీ శరత్ చంద్రపవార్

నవతెలంగాణ-నల్లగొండ క్లాక్‌టవర్



నల్లగొండ పట్టణంలో చర్లపల్లి గ్రామ మధ్యలో నుండి రోడ్డు ఉన్నందున అక్కడి జంక్షన్ నుంచి పాదచారులు, వాహనదారులు ఇరువైపులా వెళ్లే క్రమంలో ప్రమాదాలకు గురి అవుతున్నారనే కారణంతో జిల్లా ఎస్పీ నామ్, ఆర్అండ్‌బీ అధికారులతో పరిశీలించి ప్రమాదాలు జరగకుండా, పాదాచారులు పీజీఆర్ రెలింగ్ ఏర్పాటు చేసి క్రమపద్ధతిలో వెళ్లే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంట్రల్ లైటింగ్, బ్లింకింగ్ లైటింగ్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, వేగ నియంత్రణ సూచికలు పెట్టే విధంగా అధికారులకు సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణ ప్రమాదాలు ఎక్కువగా జరిగే నేషనల్ హైవే,స్టేట్ హైవేల పైన యాక్సిడెంట్ ప్రోన్,బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చౌరస్తాలో రేడియం స్టిక్కర్లతో కలిగిన భారీ కేడ్లను, కీలకమైన కూడళ్ళ వద్ద లైటింగ్, స్పీడు నియంత్రణ కోసం మలుపుల దగ్గర సూచికలు, బ్లింకింగ్ లైట్స్, బోలర్స్ ఏర్పాటు చేస్తూ, ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వాహనదారులకు ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించి రోడ్డు భద్రత పట్ల చైతన్య పరుస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను సమన్వయంతో ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటామని, వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ డానియల్, రూరల్ ఎస్ఐ సైదా బాబు, డివిజనల్ ఇంజనీర్ ఆర్అండ్‌బీ గణేష్ ఏఈ దినేష్ నామ్ ఎక్స్‌ప్రెస్ రోడ్ ఇంజనీర్ మదార్, సాదుల్ల, డిటిఆర్సి రిటైర్ సీఐ సిఐ అంజయ్య పాల్గొన్నారు.

'డిండి' డీపీఆర్‌ను ఆమోదించే వరకు పోరాటం ఆగదు

- సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్

నవతెలంగాణ-చండూరు



నల్లగొండ జిల్లాలో నిత్యం కరువు కాటకాలకు గురవుతూ ఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు తమ పోరాటం ఆగదని సీపీఐ(ఎం) చండూరు మండలం సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో దిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలని సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డిపిఆర్‌ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, బి నరసింహ లింగయ్య, రాములు, ఎస్ మారయ్య, ఎస్. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో జీవితంలో ఉన్నతస్థానాన్ని పొందొచ్చు

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులు తమ దైనందిన జీవితంలో క్రమశిక్షణతో ఉంటే తమ కలలను నిజం చేసుకొని జీవితంలో ఉన్నతస్థానాన్ని పొందవచ్చని 31 (టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ టీఎం లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు జరిగిన నూతన ఎన్‌సీసీ విద్యార్థుల ఎంపికల సందర్భంగా జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు గొప్ప ఆశయాలను కలిగిఉండాలని, వాటిని సాకారం చేసుకోవడానికై మంచి క్రమశిక్షణను పాటించాలన్నారు.తద్వారా జీవితంలో దేన్నైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు డా. ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సద 'వకా శాన్ని ఉపయోగించు కోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం భీమార్జునరెడ్డి, నాక్ కో-ఆర్డినేటర్ నాగరాజు, సీటీఓ నరేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
ఆదివారం | ఆగస్టు 25, 2024 | www.navatelangana.com

పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ ఒక వరం



నవతెలంగాణ-మద్దిరాల

తెలంగాణ పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి ఒక వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో 49 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అమిన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్తా కృష్ణమూర్తి, మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల బిక్షపతి, శ్యామ్ రెడ్డి ,చామకూరి శ్రీనివాస్, పాలబీందల శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని రామలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో గత బదిలీ పదోన్నతులపై వెళ్లిన ఉపాధ్యాయులు ఏ హనుమంతరావు, బడుగుల సైదులును పాఠశాల ప్రధానోపాధ్యాయులు లిక్కి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సుజాత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు పూలమాలలు మెమొంటోలు శాలువాలతో ఘనంగా శనివారం సన్మానించారు. అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులు గ్రామస్తుల మెప్పు పొందుతారని, బడుగు బలహీన విద్యార్థులకు ఉపాధ్యాయులు బాధ్యతతో పాఠాలు బోధించాలని పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొప్పుల లక్ష్మారెడ్డి, కొప్పుల అంజిరెడ్డి,అన్నెం వెంక రెడ్డి, అన్నెం పాపిరెడ్డి, అన్నెం అంజిరెడ్డి ,అన్నెం నరసింహా రెడ్డి, కొప్పుల సాగర్ రెడ్డి ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రుంజ జ్యోతి, రాణి, గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

2024-25 వార్షిక రుణ ప్రణాళిక సిద్ధం

- రూ.8993.98కోట్లతో సూర్యాపేట వార్షిక రుణ ప్రణాళిక ఖరారు
- గతంలో కంటే 150 రెట్లు ఎక్కువ రుణాలు
ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో వ్యవసాయానికి భారీ లక్ష్యం
- పరిశ్రమలకు పెద్దపీట వేసిన బ్యాంకర్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2024-25కు సంబంధించి రూ.8993.98 కోట్లు బ్యాంకులు వివిధ రంగాల కింద రుణాలు ఇవ్వనున్నాయి. వ్యవసాయ, వ్యవసాయేతర, విద్య, గృహ, సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు రుణాలు కేటాయిస్తూ ఈ ఏడాది వార్షిక ప్రణాళిక లక్ష్యంగా రూ.8993.98 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. పంట రుణాలకు అధిక ప్రాధాన్యమిస్తూ రూ.2942.47 కోట్లు, టర్మ్‌రుణాలు రూ. 671.99 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.332.78 కోట్లు వ్యవసాయ అనుబంధ రంగాలపై రూ.1391.80 కోట్లు, ఇతర ప్రాధాన్య రంగాలకు రూ.286.80 కోట్లు కేటాయించారు.

గతంలో కంటే 150 రేట్లు రుణాలు ఎక్కువ..

2023-24 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణాల కంటే 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక ఋణ ప్రణాళికను 150 రేట్లు పెంచుతూ బ్యాంకర్లు రుణాలను ఖరారు చేశారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో కేవలం 20 శాతం మాత్రమే రుణాలను పెంచుతుండగా.. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రం 150 రేట్లు రుణాలకు కేటాయించారు.గతేడాది రూ. 5133.13 కోట్లు టార్గెట్ గా పెట్టుకోగా రాష్ట్రంలోనే అత్యాదికంగా సూర్యాపేట జిల్లాలో రూ.8028.37 కోట్ల రుణాలను మంజూరు చేశారు. దీనితో ఈ ఏడాది గతంలో కంటే ఎక్కువగా రుణాలను



మంజూరు చేయాలని బ్యాంకర్లు నిర్ణయించారు. ఈ మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4.10 లక్షల అకౌంట్ లకు రూ. 8993.98 కోట్ల రుణాలను మంజూరు చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు.

రూ.8993.98 కోట్లతో రుణ ప్రణాళిక..

రూ.8993.98 కోట్లతో 2024-25 వార్షిక రుణ ప్రణాళికాను బ్యాంకర్లు ఖరారు చేశారు. వీటిలో అత్యధికంగా వ్యవసాయ రంగానికి 3.42 లక్షల మంది రైతులకు రూ.5625.84 కోట్ల రుణాలను కేటాయించారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1625.51 కోట్లు రుణాలు ఇవ్వనున్నారు. విద్యారంగానికి రూ.36 కోట్లు, గృహనిర్మాణానికి రూ.180 కోట్లు, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ఇన్వాల్వింగ్ బ్యాంక్‌క్రెడిట్ కింద రూ.36.05 కోట్లు, ఇతర ప్రాధాన్యతా రంగాల్లో రూ.320.16 కోట్ల రుణం లక్ష్యంగా పెట్టుకున్నారు.నాన్ ప్రయారిటీ సెక్టార్లో రూ.1423. 47కోట్లు ఇవ్వాలని వార్షిక రుణ ప్రణాళికలో పేర్కొన్నారు.

రుణమాఫీతో వ్యవసాయానికి భారీ లక్ష్యం..

ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో రైతులకు భారీగా పంట రుణాలను ఇవ్వనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ. 3978.60 కోట్లు టార్గెట్ పెట్టుకోగా 127 శాతం వృద్ధి సాధించి అత్యాదికాంగ్గా రూ.5079.17కోట్ల రుణాలను బ్యాంకర్లు మంజూరు చేశారు. జిల్లాలోని ప్రజలు అధికంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తుండటంతో ఆ రంగంపైనే ఏటా పంట రుణాలు పెంచుతున్నారు. పంట పెట్టుబడులు ఏడాదికేడాది పెరుగుతుండడంతో రైతులు రెన్యూవల్‌చేసుకునేవారికి ఇబ్బంది కలగకుండా పంటలపై రుణాలు అందజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.దీనితో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1600 కోట్ల రుణాలను పెంచుతూ రూ. 5625.84 కోట్ల రుణాలను రైతులకు ఇవ్వనున్నారు. అదే విధంగా ధీర్ఘకాలిక పెట్టుబడి రుణాల్లో హార్టికల్చర్‌కింద పండ్ల తోటలకు,ల్యాండ్ లెవెలింగ్‌కు, పౌల్ట్రీ, చేపల పెంపకం తదితర వాటికి బ్యాంక్‌రుణాలు అందిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల మేరకు వ్యవసాయ అనుబంధ కింద ప్రైవేట్ మార్కెట్‌యార్డులు, కోల్డ్‌స్టోరేజీలు, గోదాముల నిర్మాణాలకు అర్హులైన వారికి రుణాలు మంజూరు చేస్తామని రైతులు ముందుకు రావాలని బ్యాంకర్లు కోరుతున్నారు. వీటితో పాటు పరిశ్రమలకు పెద్ద పీట వేస్తూ రూ.1624.51 కోట్లను కేటాయించారు.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం:సిహెచ్ బాపూజీ (సూర్యాపేట లీడ్ బ్యాంక్ మేనేజర్)

వార్షిక రుణ ప్రణాళికలో ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత కల్పించి అత్యాదిక రుణాలను అందించేలా ప్రణాళికా చేశాం. టార్గెట్ కంటే ఎక్కువగా రుణాలను అందించేలా కృషి చేస్తున్నాం. గతేడాది రాష్ట్రంలోనే అత్యాదికాంగ్గ సూర్యాపేట జిల్లా రుణాలను మంజూరు చేసి మొదటి స్థానంలో నిలిచింది.

రాజీపడని సిద్ధాంతాల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సేర్ప్ స్థాపనలో తీసుకున్న రాజీలేని కోర్ సిద్ధాంతాల పట్ల ఎవరు నిర్లక్షం చేయొద్దు, ప్రతి ఎస్‌జిహెచ్ సమావేశాలు గ్రామ స్థాయిలో క్రమం తప్పకుండా నిర్వహించాలి. అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట సమావేశ మందిరంలో సేర్ప్ శాఖ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ టార్గెట్స్ నీ వంద శాతం పూర్తి చేసి ఎన్ పి ఏ రికవారి 100 శాతం దిగువకు తగ్గించాలన్నారు. గ్రామ స్థాయిలో వినూత్నంగా మైక్రో ఎంటర్ ప్రైసెస్ యూనిట్లను ఏర్పాటు చేయాలి తద్వారా ఎస్ హెచ్ మహిళలకు అదనపు ఆదాయాలను అందిస్తూ పేదరికం నుండి బైటికి వచ్చేలా విజన్ ను ప్లాన్ చేసుకోవాలని సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేసారు.ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా లేదా ఇతరత్రా కార్యక్రమాలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ప్రతి వారం గూగుల్ మీట్ ద్వారా రివ్యూ తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. అనంతరం డిఆర్డిఓ అప్పారావు మాట్లాడుతూ కలెక్టర్ సూచించిన విధంగా అన్ని రకాల కార్యక్రమాలను సూక్ష్మంగా పర్యవేక్షణ చేసి ప్రాజెక్టు సిద్ధాంతాలు, టార్గెట్స్‌లను వంద శాతం అయ్యేలా సిబ్బంది నీ పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తూ ,అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో లు, డిపిఎం లు, ఏపిఎం లు,హెడ్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత రక్త పరీక్షల శిబిరం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో వైఆర్ జీకేర్ లింక్ వర్కర్ స్కీం నల్గొండ సంస్థ వారు ఏర్పాటు చేసిన ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని డాక్టర్ పావని, హెచ్ఏ సైదులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ డి నరసింహారావు రక్త పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం హెచ్ఐవిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవి నాలుగు విధాలుగా వ్యాపిస్తుందని అందులో అక్రమలైంగిక సంబంధాల ద్వారా, కలుషిత రక్తం మార్పిడి ద్వారా, కలుషిత సూదులు సిరంజిలు వాడటం ద్వారా, హెచ్ఐవి సోకి గర్భవతి అయిన తల్లి నుంచి ,బిడ్డకు వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. అలాగే టిబి, బీపీ, ఎస్.టి.ఐ వంటి పరీక్షలు కూడా చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ అంగన్వాడి టీచర్లు లక్ష్మి, లలిత, ఆశ వర్కర్లు పూలమ్మ నాగలక్ష్మి ప్రమీల , విజయరాని వై ఆర్ జి కేర్ సంస్థ జోనల్ సూపర్వైజర్సు, జాత, గ్రామ లింక్ వర్కర్ సునీత, సహాయ లింక్ వర్కర్ తీగల గోవర్ధన్ పాల్గొన్నారు.

అమ్మఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

నవతెలంగాణ కథనానికి స్పందన

- ఏఈపై దురుసుగా ప్రవర్తించిన అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మెన్

నవతెలంగాణ-చివ్వెంల

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు నాసిరకంగా జరుగుతున్నాయని నవతెలంగాణలో ఈ నెల 22న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం ఆర్అండబీ ఏఈ యుగేందర్ చందుపట్ల పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు నాసిరకంగా ఉన్నాయని, నీళు బయటికి వెళ్లకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫిర్యాదు చేస్తున్నారని పనులు నాణ్యతతో చేయాలని ఏఈ యుగేందర్ తెలపగా.. తన ఇష్టం వచ్చినట్లు చేస్తామంటూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ దురుసుగా సమాధానం చెప్పడం గమనార్హం. పనులు సక్రమంగా చేసి మూత్రశాల నుండి నీళ్లు బయటికి వెళ్లేలా చేస్తేనే బిల్లు రికార్డు చేస్తానని ఏఈ చెప్పినా వినకుండా తనకు నచ్చిన పని మాత్రమే చేస్తానని మాట్లాడడంతో చేసేదేమి లేక ఏఈ అక్కడినుండి వెనుదిరిగినట్టు స్థానికులు తెలిపారు. దీనిపై కలెక్టర్, డీఈవో స్పందించి సదరు గుత్తేదారుపై చర్యలు తీసుకొని పనులు నాణ్యతతో చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

'జానపద కళలను రక్షించుకోవాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్



సమాజంలో చైతన్యాన్ని మార్పును తీసుకువచ్చి మనసుకు హత్తుకునే విధంగా ప్రదర్శనలు ఉన్న జానపద కళలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలకు కూడా భాగస్వాములు కావాలని మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో ఈనెల 23 నుండి జరుగుతున్న జానపద కళల ప్రదర్శనను రెండో రోజు శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెంచు లింగయ్య జిల్లా అధ్యక్షుడు గుండ్ల ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి వీరు నాయుడు దొంతగాని సత్యనారాయణ మాట్లాడుతూ జీవకల ఉట్టిపడే విధంగా ప్రేక్షకుల మనసులు హత్తుకునే విధంగా ప్రదర్శనలు కొనసాగుతున్నాయన్నారు ఈ ప్రదర్శనలో కళాకారులు ప్రదర్శిస్తున్న ప్రతిభాపాటవాలు అద్భుతం అన్నారు సీనియర్ కళాకారుడు చప్పిడి బిక్షం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు జొన్నలగడ్డ గోవింద దు గుడుంబా దామోదరచార్యులు కంబాల శ్రీనివాస్ కొట్టు బాబు పాల్గొన్నారు సత్య హరిచంద్ర కాటిసీమ దొంతగానిసత్య నారాయణ ప్రదర్శించిన మోహిని భస్మాసుర నృత్యం చిరుతల భజనలు లంబాడి డాన్సులు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి

రుణమాఫీపై బీఆర్ఎస్ ధర్నాలు చేయడం సిగ్గుచేటు

- కాంగ్రెస్ మండల నాయకులు బయ్యం వెంకన్న

నవతెలంగాణ-నాగారం

రైతు రుణమాఫీ విషయంపై బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు నిర్వహించడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బయ్యం వెంకన్న శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. పది సంవత్సరాలు పాటు అధికారంలో ఉండి రైతు రైతు రుణమాఫీని గాలికి వదిలేసి కేవలం కేవలం కొద్ది రైతులకి మాత్రమే రుణమాఫీ చేసి జబ్బలు చరుచుకున్నారని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని 6 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని కొనియాడారు. గతంలో మీ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీకి సరిపోలేదని అన్నారు. రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూడడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి రైతుల సంక్షేమానికి మద్దతు ఇవ్వాలని లేకపోతే రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌కి ప్రజలు బుద్ధిచెబుతారని అన్నారు.

ఖాజా ఎజాజుద్దీన్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ కోదాడరూరల్

యూత్ కాంగ్రెస్ జిల్లా అభ్యర్థిగా ఖాజా ఎజాజుద్దీన్‌ని గెలిపించాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మండల యూత్ కాంగ్రెస్ సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వరకు ఓటు వేసే హక్కు ఉంటుంది అన్నారు. విత్ఐవైసి అనే మొబైల్ యాప్ ద్వారా ఆగస్టు 14 నుండి సెప్టెంబర్ 14వ తేదీ వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా కోదాడకు ఈ అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.అన్ని మండలాల కన్నా కోదాడ మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సీతారాం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, సీనియర్ నాయకులు మందలపు శేషు, తొండపు సతీష్, పిఏసిఎస్ చైర్మన్ లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నంబూరి సూర్యం,మాజీ సర్పంచ్ బెంజిమాన్, జబ్బార్,బాజాన్, శరబయ్య, నాగిరెడ్డి, ఈర్ల నరసింహారెడ్డి, నాగ ప్రసాద్, సుభాష్ రెడ్డి, లతీఫ్, కుక్క డప్పు నాగరాజు, బాలకృష్ణ, క్రాంతి కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యాన్ని నిర్వీర్యం చేసిన పోలీసులు

నవతెలంగాణ-నూతనకల్

అక్రమంగా నిలువలు చేసి విక్రయిస్తున్న మద్యాన్ని, బెల్లం పట్టికలను ఎక్సైజ్ శాఖ పట్టి పోలీస్టేషన్లోగతంలో భద్రపరిచిన వాటిని శనివారం నిర్వీర్యం చేసినట్లు ఎస్సై మహేంద్రనాథ్ తెలిపారు. గతంలో పోలీస్ స్టేషన్లో నిల్వ ఉన్న బెల్లం పట్టిక మద్యం సీసాలను స్టేషన్ ఆవరణంలో ఎవరికి ఉపయోగపడకుండా ఎక్సైజ్ శాఖ సూపర్ టెంట్ లక్ష్మణ్ నాయక్, అధికారుల సమీక్షంలో నిర్వీర్యం చేసినట్లు పేర్కొన్నారు వారి వెంట పోలీస్ సిబ్బంది ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు.



జయ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయ బ్లాసమ్స్ చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో వేడుకలకు వన్నె తెచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టడం, కోలాటాలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి. కృష్ణుడు, గోపిక వేషధారణలతో వున్న చిన్నారులచే పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. చిన్నారులు ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ జయావేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ ప్రదానోపాధ్యాయులు చిలువేరు వేణు పాల్గొన్నారు.

గురుకుల ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలురు) చివ్వెంలలో 2024-25 సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసిలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 28న కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కౌన్సిలింగ్‌లో పాల్గొనే విద్యార్థులు సూర్యాపేటలో ఉన్న ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న కళాశాలలో ఉదయం 10 గంటలలోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు టిసి, బోనోఫైడ్, క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ పాస్ ఫోటో, సైజ్ ఫొటోస్, తీసుకొని రావాలని వెల్లడించారు.

'సంప్రదాయాలపై అవగాహన తప్పనిసరి'

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులకు పండుగల సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతల గురించి తెలియజెప్పడం చదువులో ఒక భాగమని వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనరసమ్మ అన్నారు. శనివారం పాఠశాలలో ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించి మాట్లాడారు. ఈ వేడుకల్లో చిన్నారులు చిన్ని కృష్ణులు ముద్దులొలికే గోపికమ్మ వేషధారణలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు ,రమాదేవి, మంజుల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలోని మాంటిస్సోరి మరియు కృష్ణవేణి ఇంగ్లీషుమీడియం పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులుగా, ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలతో అలరించారు. ఎంతో ఉల్లాసంగా శ్రీకృష్ణ జననం, శ్రీకృష్ణ లీలలు నాటకాలను చిన్నారులు రక్తి కట్టించారు. అనంతరం విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థికి శ్రీకృష్ణుని ఆశీస్సులు ఉండాలని ప్రతి పనిలో తోడుగా నిలిచి విజయం సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి పాఠశాల ప్రిన్సిపాల్ విపిన్ కుమార్, కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్ బత్తిని నగేష్, ఉపాధ్యాయులు అనిత, ఉమా, ధనలక్ష్మి సరస్వతి, ఉష, రిషిక, పాషా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బస్‌డిపో ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ బస్సు డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బస్సు డిపోని ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందిస్తూ పరిశీలించి న్యాయం చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య యాదవ్, సభ్యులు తిరుమలగిరి మున్సిపాలిటీ రెండో వార్డ్ కౌన్సిలర్ చిరబోయిన హనుమంతు యాదవ్, అనంతుల శ్రీనివాస్, కట్కూరి ఉపేందర్, వేల్పుల లింగయ్య యాదవ్, నలుగురి రమేష్, ఎస్ కే యాకూబ్ పాషా, రూపాని రాములు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రేపటి నుంచి వ్యకాస రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఆగస్టు 26, 27, 28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవడం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా నేటికీ ఎన్నికల వాగ్దానం అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించటానికి



వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్యకర్తలకు, మరింత అవగాహన పెంచడం కోసం ఈనెల 26, 27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతుల్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్ల మేకల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఈదయ్య బాబు, ఉయ్యాల పారిజాత, తీగల లింగయ్య, గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఆగస్టు 26, 27, 28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పిలుపునిచ్చారు. శనివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం హుజూర్‌నగర్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ మీరా, వెంకటేశ్వర్లు, సైదులు పాల్గొన్నారు.

28న జిల్లా కేంద్రంలో గద్దర్ గానస్మరణ సభ

- తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌కుమార్



నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 28 న సూర్యాపేటలోని శుభమస్తు ఫంక్షన్ హల్ లో జరిగే గద్దర్ గాన స్మరణ సభ ను విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులూ, ప్రజలు, యువత పాల్గొని విజవంతం చేయాలనీ తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక 60 ఫీట్ల రోడ్డులో గద్దర్ గాన స్మరణ సభ వాల్ పోస్టర్స్ విడుదల అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ త్యాగాన్ని స్మరించుకుంటూ ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో ఈనెల 28వ తేదీన జరిగే గద్దర్ గాన స్మరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని తెలిపారు. అన్ని రంగాల ప్రజలు హాజరై విజవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నేత మహేష్ చారి, జిల్లా అధ్యక్షులు వర్రె ఆంజనేయులు , త్రిష, అర్చన, స్నేహ, అఖిల మల్లీశ్వరి ,వీగేష్, గాయత్రి, గోపి ,మోహన్ అభినవ, చైతన్, గౌతమ్ పాల్గొన్నారు.

చివ్వెంల: ఈ నెల 28న జరగబోయే గద్దర్ గాన స్మరణ సభను తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు, ప్రజలు, యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమన్ని విజయవంతం చేయాలని తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు రహమాత్ పాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనిగ సంతోష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విప్లవ్ కుమార్, మండల అధ్యక్షులు చెరుకు నగేష్ , భాషిపంగు సునీల్, సందీప్, వెంకటేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ గాన స్మరణ సభ ను విజవంతం చేయాలని తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక తెలంగాణ యువజన సంఘము జిల్లా కార్యాలయంలో ఏపూరి సోమన్నతో కలిసి గద్దర్ గాన స్మరణ సభ వాల్ పోస్టర్ విడుదల అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ఉప అధ్యక్షులు రహమాత్ పాషా, రాష్ట్ర అధికార ప్రతినిది ఏనిగా సంతోష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విప్లవ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు ఉపేందర్,భాషిపంగు సునీల్ సురేష్, సందీప్, వెంకటేష్, నగేష్ పాల్గొన్నారు.

నేరప్రవృత్తిని విడనాడాలి

నవతెలంగాణ-సూర్యాపేట



నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో జీవించాలని సూర్యాపేట డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి పి శ్రీవాణి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక సబ్ జైలును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి ఖైదీలతో మాట్లాడారు. కక్షలు, కార్పన్యాలు, అనాలోచిత కోపాల వల్ల జీవితాలు, కుటుంబాలు వీధిన పడతాయన్నారు. ఈ సందర్భంగా సబ్ జైల్లో ఉన్న 32 మంది అండర్ ట్రయల్ ఖైదీలతో మాట్లాడారు. ఆలోచన లేకుండా ఆవేశంతో నేరాలకు పాల్పడి జైలు పాలు కావడం వల్ల సమాజంలో తలవంపులను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి సత్ప్రవర్తన కలిగి జీవించాలని అప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా సబ్ జైల్లో ఖైదీల కోసం ఏర్పాటుచేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేసి పదార్థాలను పరిశీలించారు. న్యాయవాదులను పెట్టుకునే స్తోమత లేని ముద్దాయిలకు ప్రభుత్వం ఉచితంగా న్యాయవాదులను నియమిస్తుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత ఉంచుకోవాలని సందర్భంగా ఖైదీలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వసంత సత్యనారాయణ పిళ్లై యాదవ్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకట్ రత్నం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వాణి పెండెం, సీనియర్ న్యాయవాదులు పోలెబోయిన నరసయ్య యాదవ్, గూడూరు శ్రీనివాస్, టింగిలికార్ రమేష్ పల్లేటి రాముడు, గొబ్బి నవీన్ కుమార్, కట్ట సుధాకర్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సూపరింటెంట్ కీత పద్మజ, డి .ఎల్ .ఎస్. ఏ. సిబ్బంది భాషా నాయక్, రాంబాబు , జైలు సిబ్బంది ఖలీల్ పాల్గొన్నారు.

చందనలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికమ్మల వేషధారణతో చక్కని ప్రతిభ కనబరిచారు. చిన్నారులు గోపికమ్మ, చిన్న కృష్ణుని వేషధారణతో అందంగా తలమీద కిరీటం, నెమలిపింఛం, పిల్లనగ్రోవి వాయిస్తూ బుడిబుడి అడుగులు వేస్తూ ఉట్లు కొడుతూ చూపరులను ఆకర్షించారు. అనంతరం సాంస్కృతిక నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, ఉపాధ్యాయినులు స్వప్న, పద్మ, గీత, రేణుక, అర్చన, జగదీశ్వరి, కవిత, రమ, దీప, శ్రీలత, లావణ్య పాల్గొన్నారు.



గౌతమ్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గౌతమ్ స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గోపికలు, చిన్నికృష్ణుని వేషధారణతో ఉట్లు కొడుతూ చిన్నికృష్ణుడు పిల్లనగ్రోవి వాయిస్తూ గోపికమ్మల ఆటపాటలు అందర్ని అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిందం గణేశ్వర్, కరస్పాండెంట్ చిందం శ్రీలేఖ, ఉపాధ్యాయులు జిలాని, భవానీ, అక్షిత, సరోజ, మాలతి, వసంత, నవిత, లక్ష్మణ్‌రావు, రజని, దీపిక, అశ్విని, శ్రీదేవి, స్వాతి, శిరీష, భానుసుధ, అనూష, ప్రసన్న పాల్గొన్నారు.



రైతు రుణమాఫీ కోసం రూ.12 వేల కోట్లను విడుదల చేయాలి

నవతెలంగాణ-బీబీనగర్

రైతుల రుణమాఫీ కోసం ప్రభుత్వం వెంటనే రూ.12 వేల కోట్లను విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం బీబీనగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ హరికిషన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 15 తారీకు వరకు రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అందుకు రూ.31 వేల కోట్లుఅవసరమని చెప్పిన ముఖ్యమంత్రి వాటిని సమకూర్చలేక పోయారని విమర్శించారు. రైతులు రోడ్లెక్కి నిరసన వ్యక్తం చేస్తుంటే విపక్షాల మాట వినకుండా కలెక్టర్ ఆఫీసులకు వెళ్ళండని ముఖ్యమంత్రి ప్రకటించడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, నాయకులు బండారు శ్రీరాములు, రైతు నాయకులు గూడూరు శ్రీకాంత్‌రెడ్డి, గడ్డం వెంకటేష్, ముదురుగళ్ల విష్ణు, ధరావత్ రాజేందర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్టలో...


బీబీనగర్‌లో...

రైతులందరికీ రుణమాఫీ చేయాలిలి

యాదగిరిగుట్ట: వివిధ బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణాలను ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాముకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంగ నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన మార్గదర్శకాలను తక్షణమే సవరించాలని కోరారు. రేషన్ కార్డులు, ఐటీ రిటర్న్స్, రీ షెడ్యూల్ లాంటి వాటిని పరిగణలోకి తీసుకోవద్దన్నారు.ఈనెల 27న భువనగిరి కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో రాజకీయాల కతీతంగా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి,నూకల భాస్కర్‌రెడ్డి, ఎస్‌కె.లతీఫ్, బండ్రెడ్డి ఈశ్వర్‌రెడ్డి,నూకల అరుణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-వలిగొండరూరల్

జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.సంక్షేమ హాస్టళ్లలో సంరక్షణ, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరభేరి సైకిల్ యాత్ర జిల్లావ్యాప్తంగా నిర్వహించారు.భువనగిరి పట్టణంలో శుక్రవారం ప్రారంభమైన సైకిల్ యాత్ర యాదగిరిగుట్ట నుండి పులిగిల్ల గ్రామం మీదుగా వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చేరుకుంది.విద్యార్థిని విద్యార్థులు పూలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ మోడల్‌స్కూళ్లను అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు కపట ప్రేమలు చూపిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మోడల్ స్కూల్స్ తీవ్రమైన సమస్యలతో కాలమెళ్లదీస్తున్నారని, వెంటనే మోడల్ స్కూళ్లకు డీఈవోలు, ఉన్నతాధికారులు సందర్శించి సమస్యలు పరిష్కరించాలన్నారు.వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల బాలికల సంక్షేమ వసతిగృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు. మోడల్ స్కూల్ నుండి మండలకేంద్రం వరకు సీసీరోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. వలిగొండ మండల పేరుతో బీబీనగర్‌లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలను వలిగొండకు మార్చి సొంతభవన నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పులిగిల్ల గ్రామ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణం చేయాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయపోస్టులు భర్తీ చేయాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు.ఈ యాత్ర జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలో కళాశాలలు గురుకులాలు తిరుగుతూ సమస్యల అధ్యయనం చేసి కలెక్టర్ హనుమంతుకె.జెండగేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ,ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ , ఈర్ల రాహుల్ తీగుళ్ల శ్రీనివాస్ సైకిల్ యాత్ర బృంద సభ్యులు మరియు మండల నాయకులు బుగ్గ ఉదయ్ కిరణ్ మైసోల్ల నరేందర్, ఎండి ఫర్దిన్,అజిత్, మనోజ్, సాయి, బంటి లింగస్వామి తదితరుల పాల్గొన్నారు.


మోటకొండూర్‌లో...

మోటకొండూరు గురుకులాలకు సొంత భవనం నిర్మించాలి

మోటకొండూర్: ప్రభుత్వ విద్య పరిరక్షణకైబిసంక్షేమ హాస్టల్ సంరక్షణకై ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర మోటకొండూరు మండలానికి చేరుకుంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు మాట్లాడుతూ.జిల్లాల్లోని గురుకులాలకు ఏ ఒక్క భవనాలకు సొంత భవనాలు లేదు అద్దె భవనాలు కొనసాగే పరిస్థితి ఉందన్నారు.పూర్తిగా శిథిలావస్థకు చేరాయన్నారు.మోటకొండూర్‌లో ఉన్న గురుకుల హాస్టల్‌లో పహరీ లేక విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు.గురుకుల మొత్తం 600 మంది విద్యార్థులు గాను విద్యార్థులు ఉంటే పహరీ లేదన్నారు.పెరుగుతున్న ధరల అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న రూ.8200 కోట్ల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు.స్థానిక ఎస్సీ వసతిగృహంలో తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యాలయం వల్ల హాస్టల్ విద్యార్థులకు చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు.విద్యార్థులకు చదువులకు ఆటంకంగా మారిన తహసీల్దార్ కార్యాలయం, అదేవిధంగా మండలాలకు జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు.అధికారులకు కూర్చోవడానికి భవనాలు నిర్మిస్తున్నారుకానీ విద్యార్థులకు చదువుకోడానికి భవనాలు నిర్మించడం లేదన్నారు.మండలంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్‌లో ఏర్పాటు చేసిన తహసీల్దార్ కార్యాలయాన్ని తొలగించి బయట కార్యాలయం ఏర్పాటు చేయాలని,లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సైకిల్‌యాత్ర బృందం సభ్యులు శ్రీనివాస్ ,రాహుల్, నాగరాజు, మహేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


వలిగొండలో...

నేడు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు.లబ్దిదారులతో పాటు, పార్టీ కార్యకర్తలు, సభ్యులు హాజరుకానున్నారు.

బోనాల పండుగకు ముస్తాబైన నల్లపోచమ్మ దేవాలయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరుపట్టణంలో ఆదివారం గణేష్‌నగర్‌లో బోనాలపండుగ కొరకు నల్ల పోచమ్మ దేవాలయం దేవాలయకమిటీ అధ్యక్షులు కొప్పు ఉమేష్ ఆధ్వర్యంలో సుందరంగా ముస్తాబైంది.దేవాలయం చుట్టూ శివపార్వతుల చిత్రాలుఅందంగా, సుందరంగా ఆర్టిస్టులతో తీర్చిదిద్దారు.దేవాలయసుందరీకరణలో భాగంగా పలు రకాల కలర్లతో పెయింటింగ్ వేయించారు.ఆలయం చుట్టూ పరిసరాల పరిశుభ్రతలో భాగంగా పిచ్చిమొక్కలు, గడ్డి తొలగించి చదును చేయించారు. కాలనీవాసులు బోనాల పండుగకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేకల ఉప్పలయ్య, బొడ్డు రమేశ్,దొనకొండ స్వామి, దొనకొండకృష్ణ, మద్దెల రామచందర్ పాల్గొన్నారు.

నివాళులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కూనూరు ముత్తయ్య తండ్రి కూనూరు నర్సింహాగౌడ్ అనారోగ్యంతో శనివారం మృతి చెందడంతో ఆయన భౌతికకాయంపై ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షులు బండ శ్రీనివాస్‌రెడ్డి పుష్పగుచ్ఛముంచి నివాళులర్పించారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బడురు రమేష్, మాజీ సర్పంచ్ మిర్యాల భాస్కర్, మండల కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, అంబటి రవీందర్‌రెడ్డి, భారత మృత్యుంజయ, దోమలపల్లి నరసింహ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ,గోశిక చక్రపాణి, భిక్షపతి, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, అప్పం రామేశ్వరం,బీజేపీ నాయకులు బడుగు యాదగిరి, స్వామి, వివిధ పార్టీల నాయకులు కూనూరు శ్రీనివాస్, దాసిరెడ్డి శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కంకలహరీష్, వల్లమల్ల అశోక్, నల్లసైదులు, గుండాలమల్లేశం, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం పటేల్‌గూడెంలో ఇక్కిరి రవికి శనివారం రూ.45000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు పిక్క శ్రీనివాస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటరాజు, కానుగు బాలరాజ్‌గౌడ్, మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింలు, సుంకరి విక్రమ్, తుంగకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని మోత్కూర్ ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.శనివారం విపంచి ఫౌండేషన్, ఆనంతుడు ఫౌండేషన్ సంయుక్తంగా రూపొందించిన డ్రగ్స్ రహిత తెలంగాణ వాల్ పోస్టర్లను ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డ్రగ్స్ కు అలవాటు పడి తమ భవిష్యత్‌ను కోల్పోతున్నారని,స్వచ్ఛంద సంస్థలు,మీడియా, పోలీసులు, హెల్త్ డిపార్ట్మెంట్ డ్రగ్స్‌పై యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విపంచి,ఫౌండేషన్ చైర్మెన్ అనుముల శ్రీనివాస్, ఆనంతుడు ఫౌండేషన్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్,ఏఎస్ఐ జె శ్రీనివాస్, కో ఆర్డినేటర్ బూరుగు గోపికృష్ణ, ఫౌండేషన్ సభ్యులు ధబ్బేటి సోంబాబు, జక్కుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు


నవతెలంగాణ-ఆలేరుటౌన్

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా భువనగిరి ఎంపి పార్లమెంటే ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి మీద ప్రమాణం చేసుకుంటూ, ఏకకాలంలో రాష్ట్రంలో రైతన్నలకు రూ. 2 లక్షల రుణమాఫీ 2024 ఆగస్టు 15 లోపు చేస్తానని హామీ ఇచ్చి, రైతులను మోసం చేసిన సీఎంరేవంత్‌రెడ్డిపై ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఆలేరు పట్టణ రైతులు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశార్నుఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ శంకరయ్య,బీఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, జనరల్ సెక్రెటరీ కుండే సంపత్ ,ఆత్మ కమిటీచైర్మెన్ జల్లి నరసింహులు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, బీజని మధు, బీసీ సెల్ అధ్యక్షులు, కటకం సిద్దిరాజు, మాటూరు రవి ,బాలకిషన్,సోషల్‌మీడియా కన్వీనర్ కటకంబాలరాజు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలపరిధిలోని పెద్ద పర్వతాపురం గ్రామ శివారులో శ్రీ సాయిధామం సేవాశ్రమంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ స్వామి రామానంద ప్రభుజీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్కూల్ అంత పూల పరిమళంతో, ఆధ్యాత్మికతతో నిండిపోయింది.పిల్లల రంగురంగుల వస్త్రధారణతో పండుగ వాతావరణం ప్రతిబింబించింది. విద్యార్థులు రాధాకృష్ణ వస్త్రధారణలతో అలరించారు.ఎంతో ఉల్లాసంగా శ్రీకృష్ణ జననం, శ్రీకృష్ణ లీలలు నాటకాన్ని చిన్నారులు రక్తి కట్టించారు.తదుపరి విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు ఆరోగ్య నేచర్ క్యూర్ హాస్పిటల్ డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మదర్‌థెరిస్సా జాతీయ అవార్డుకు బుషపాక శివకుమార్ ఎంపిక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సామాజిక రంగాల్లో స్వచ్ఛంద సేవలు అందించిన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరికి చెందిన బుషపాక శివకుమార్‌కు మదర్‌థెరిస్సా జాతీయ అవార్డు -2024 కు ఎంపికయ్యారు. మదర్‌థెరిస్సా సొసైటీ రెండవ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ప్రసాదరావు అందిస్తున్న అవార్డులను మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా ఆగష్టు 26వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విజయవాడలో నిర్వహించే కార్యక్రమంలో అందుకోనున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరికి చెందిన సేవాహెల్పింగ్‌హ్యాండ్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బుషపాక శివకుమార్‌కు ప్రముఖుల చేతులమీదుగా అందు కోనున్నారు.అవార్డుకు ఎంపికైన బుషపాక శివకుమార్‌ను పలువురు అభినందించారు.ఈ అవార్డును మా సంస్థ కార్యక్రమాల్లో పాల్గొంటున్న మా సంస్థ సభ్యులకు, సహాయ సహకారాలు అందిస్తున్న వారికి అంకితం చేస్తానని బుషపాక శివకుమార్ తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మైలార్‌గూడెం శనివారం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా బండి ఐలమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బండి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు కాదూరి భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బండసోమారం గ్రామానికి చెందిన సురుపంగ బాలనర్సమ్మ, ఎపూరి పుష్పమ్మ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోత్నక్‌ప్రమోద్, టీపీసీసీ మెంబెర్ తంగళ్లపల్లి రవికుమార్, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బండసోమారం గ్రామ సర్పంచ్ నానం పద్మకృష్ణగౌడ్‌లు పాల్గొన్నారు.

బాలలసంక్షేమ కమిటీ నోటిఫికేషన్ విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ (CWC), కాలపరిమితి ముగిసిన కారణంగా నూతన కమిటీ నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు శనివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ , ఆంటీ కరప్షన్, ఆంటీ క్రైం బ్యూరో ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి చంద్రశేఖర్ వినతిపత్రం అందజేశారు.గత కమిటీ సభ్యులు కాలపరిమితి ముగిసిన కారణం, కమిటీ సభ్యులపై ఆరోపణలు మీడియాలో వస్తున్న కథనాలు కారణంగా నూతన కమిటీ ఆవశ్యకత అనివార్యమవౌతుందని పేర్కొన్నారు.కొందరు సభ్యులు నకిలీ. సర్టిఫికెట్లతో, డబ్బులు ఖర్చు చేసి కమిటీలో చేరినట్టు మీడియాలో రావడం, కమిటీ సభ్యులపై నమ్మకం లేకుండా పోయిందన్నారు.

బహదూర్‌పేటను గ్రామపంచాయతీ చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని ఆరోవార్డు బహదూర్‌పేటను గ్రామపంచాయతీ చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన యువకులు శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో వటిపెల్లి సిద్దిరాజు,దొంతుల సరేష్ తదితరులు ఉన్నారు.



శ్రీ రామకృష్ణ విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ విద్యాలయంలో శనివారం రోజున కరస్పాండెంట్ బండిరాజుల శంకర్, వైస్ ప్రిన్సిపల్ తరిగొప్పుల రమేష్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అందరూ శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణతో ముస్తాబై వచ్చి కోలాటాలు, నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు దేవకీ వసుదేవుల అష్టమ సంతానమని వారి జన్మ వృత్తాంతాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం అధ్యాపకులు జూకంటిసిద్ధులు, కృష్ణమూర్తి భీమేష్ ,రమేష్ జయమ్మ,పరమేశ్వరి,వాణిశ్రీ, లక్ష్మీ ప్రసన్న,అన్నపూర్ణ,స్వరూప, దీపిక,సరస్వతి, భవాని,శ్వేత, పావని, భవాని, కవిత, హేమలత,మౌనిక విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గీత కార్మికుల కుటుంబాలకు చెక్కులు అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

గీతపని వృత్తిలో భాగంగా తాటి చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందిన మండలంలోని సర్నేనిగూడం గ్రామానికి చెందిన నీల నర్సింహ బార్య లక్ష్మమ్మకు, కొమ్మాయిగూడెం గ్రామం బోయపల్లి మల్లయ్య బార్య వెంకటమ్మకు గీతవృత్తి కార్పోరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను జిల్లా అధికారి యాదయ్య శనివారం వారి ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా వెనకబడిన తరగతుల జిల్లా అధికారి యాదయ్య మాట్లాడుతూ వృత్తిలో గాయపడిన గీత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య, మండల కార్యదర్శి పులి భిక్షమయ్య, సొసైటీ అధ్యక్షులు బాలగోని నర్సింహ, గొపగోని మీనయ్య, అంతటి సత్తయ్య, ఎర్ర కాటమయ్య, నీల రాజు, నీల శ్రీశైలం, జమయ్య, బోయపల్లి ఈశ్వరయ్య, మల్లేశం, గంగదేవి నర్సింహ్మ, ఆడపు భీముడు, మల్లేబోయిన మారెమ్మ, కాంటల మధు, లింగస్వామి, ఎర్ర నర్సింహ, ఆకిటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కృషి


- ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఆలేరు, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట ,రాజాపేట, గుండాల, తుర్కపల్లి, ఆత్మకూరు, మోటకొండూరు మండలాల చెందిన కల్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి,కె.వెంకటేశ్వరరాజు, నీలం పద్మ వెంకటస్వామి, ఎంఏ. ఎజాజు, మల్లెల శ్రీకాంత్, వల్లెపు ఉప్పలయ్య పాల్గొన్నారు.

స్నేహితుడి మృతదేహానికి నివాళి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన బత్తి వెంకటనర్సింహారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా శనివారం బోడుప్పల్‌లోని నర్సింహారెడ్డి స్వగృహంలో అతని మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాళులర్పించారు.మధ్యప్రదేశ్‌లోని బోపాల్ ట్రిపుల్ ఐటీలో కొడుక్కు సీటు రావడంతో కాలేజీలో జాయిన్ చేసి తిరిగి వస్తుండగా బస్ యాక్సిడెంట్ జరిగిన ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు బీర్ల ఐలయ్య స్నేహితుడు నర్సింహారెడ్డి మృతి చెందారు.కాగా అతడి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



మంచినీటి ట్యాంక్ నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమృత్ 2.0 పథకంలో భాగంగా మంజూరైన 12 కోట్ల రూపాయలతో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంచినీటి ట్యాంక్ నిర్మాణపనులను ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. అనంతరం ఆల్‌ఈన్ వన్ సూపర్‌మార్కెట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి.కాంత్, వైస్‌చైర్మెన్ బొల్లపల్లి వెంకటయ్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు,డీఈ మనోహర, ఏఈ సురేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఆగస్టు 25, 2024 | www.navatelangana.com

నవోదయ మోడల్‌స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని కురుమేడు ఎక్స్‌రోడ్డులో ఉన్న నవోదయ మోడల్ స్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనంతుల జంగయ్యగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆటాపాట,సాంస్కృతిక కార్యక్రమాలు కూడా అందులో ఒక భాగమన్నారు. చిన్నపిల్లలు విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణలో చక్కగా కనువిందు చేశారు. గోపికలు కూడా అదేవిధంగా కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంశీకృష్ణ, పాండు, సంధ్యారాణి, నజియా, మాలతి, కావ్య రోజీ, జుమ్రి, మల్లిక, అంబ్రిన్, విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-చింతపల్లి



గత ఎన్నికల్లో హైదరాబాద్ నుండి బదిలీపై చింతపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన పి.విజయ్‌కుమార్ శనివారం హైడ్రా హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ హర్షద్ (చార్జి) బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్‌ను డీటీ హర్షద్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్‌కుమార్, ముద్దం శివ, తదితరులు సన్మానించారు.

ఓవైపు నిబంధనలు ... మరోవైపు గడువు

- రుణమాఫీ కోసం రైతుల ప్రదక్షిణ
- ఆంక్షలతో అయోమయం
- కొత్త రుణాల కోసం ఎదురుచూపులు

రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడంతో అర్హులైన రైతులు లబ్దిపొందలేక ఇబ్బందులు పడుతున్నారు.తమకు రుణమాఫీ మంజూరు కాకపోవడంతో రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న పరిస్థితి ఉంది. రుణమాఫీ అయిన రైతులు తిరిగి రుణం ఎప్పుడు ఇస్తారోనని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.బ్యాంకులో రైతులకు సరైన సమాధానం చెప్పడం లేదు. దరఖాస్తు చేసుకోండి. సమయం పడుతుందని చెబుతున్నారే తప్ప పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఉంది.

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలంలో ఒక మునిసిపాలిటీ, 17 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మొదటి విడతలో రూ.లక్ష లోపు 2356 మంది రైతులకు సంబంధించి 12 కోట్లా 48 లక్షలా28 వేలా 293 రుణం మాఫీ అయ్యింది.రెండవ విడతలో రూ. లక్ష నుండి 1.50 లక్షలు లోపు 1215 మంది రైతులకు సంబంధించి 12 కోట్లా 35 లక్షలా9 వేలా 906, మూడవ విడతలో రూ 1.50 లక్షల నుండి రూ.2 లక్షల లోపు 823 మంది రైతులకు సంబంధించి 10 కోట్లా 49 లక్షలా 8 వేలా 766 రుణమాఫీ జరిగింది.రుణమాఫీ జరిగిన రైతులు తిరిగి రుణం తీసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించగా నకిరేకల్ బ్యాంకులలో మాత్రం దరఖాస్తు చేసుకోండి..తర్వాత రుణం ఇస్తామని చెప్పడంతో రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు.

ఆంక్షలతో మంజూరు కానీ రుణమాఫీ

రైతులు తీసుకున్న రుణాలకు అనేక ఆంక్షలు పెట్టడంతో కొంతమంది రైతులకు రుణాలు మాఫీ కాలేదు. ఒకే కుటుంబంలో భర్త భార్య, తండ్రి కొడుకు, తల్లి కొడుకు తదితర సంబంధీకుల ఇద్దరివి కలిపి రూ.2 లక్షలకు మించితే వారికి రుణమాఫీ వర్తించలేదు.రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల నిర్ధారణ సక్రమంగా లేకున్నా కూడా రుణమాఫీ కాలేదు.కుటుంబంలో వివాహం కానీ మహిళ పేరుమీద రుణం తీసుకుని ప్రస్తుతం ఆమెకు వివాహం జరిగి ఆధార్‌కార్డులో ఇంటిపేరు మారిన పరిస్థితులలో కూడా రుణమాఫీ జరగలేదు.రుణం తీసుకున్న వ్యక్తి అకాలంగా మృతి చెందితే సంబంధిత భూమిని అతని కుమారులు లేదా కుమార్తెల పేరు మీద బదిలీ అయిన కారణాలవల్ల రుణమాఫీకి నోచుకోవడం లేదు. రైతులు రూ. 50 వేల నుండి రూ.1.50 లక్షల లోపు రుణం తీసుకున్న కూడా నాటినుండి డిసెంబర్ 2023 నాటికి వడ్డీతో సహా కలిపి రూ.2 లక్షలు మించితే రుణమాఫీ వర్తించడం లేదు. దీంతో సంబంధిత రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది.

బ్యాంకులలో జరుగుతున్నది ఏమిటంటే...

రుణమాఫీ జరిగిన రైతుల వివరాలను బ్యాంకు బయట ప్రదర్శించిన మాదిరిగానే ఏయే గ్రామాల రైతులు ఏయే తేదీలలో రావాలో వివరాలు నోటీసు బోర్డులో ప్రదర్శించకపోవడం వల్ల అన్ని గ్రామాలకు చెందిన రైతులు ఒకేసారి బ్యాంకుకు రావడం వల్ల ఒత్తిడి పెరిగి ఏ ఒక్కరికి బ్యాంక్ అధికారులు న్యాయం చేయలేకపోతున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు నిరీక్షించడంతో రైతులలో ఓపిక నశించి వెనుదిరిగి పోతున్న పరిస్థితి ఉంది. రుణాలకు సంబంధించిన క్షేత్రస్థాయి అధికారులు సైతం అందు బాటులో లేకపోవడంతో ఇబ్బందులు



ఎదురవుతున్నాయి. కొత్తగా రుణాలు తీసుకోవాలని ఆశించి బ్యాంకుకు వచ్చిన రైతులకు నిరాశే మిగులుతుంది.రుణమాఫీ జరిగిన రైతులు కొత్త రుణాలు తీసుకోవచ్చని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అది అమలు కావడం లేదు.బ్యాంకులోకి పోతే దరఖాస్తు చేసుకోండి.. సమయం పడుతుందని చెప్పడంతో రైతులు నిరాశతో వెను తిరుగుతున్నారు.

అధికారులు ఏం చెబుతున్నారంటే...

రుణాలు మాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి జానిమియా పేర్కొంటున్నారు.ఇప్పటివరకు 138 మంది రైతులు రుణమాఫీ కాలేదని దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా రుణమాఫీ కానీ రైతులు తమ సంబంధిత రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్ పుస్తకం, పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులకు దరఖాస్తు ఫారం జతచేసి వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలి.దరఖాస్తు చేసుకున్న రైతుల జాబితాను రోజువారిగా ఉన్నత స్థాయి అధికారులకు పంపిస్తున్నాం. అదేవిధంగా వడ్డీతో కలిపి రూ. రెండు లక్షలు దాటిన రైతులు ఎవరైనా ఉంటే రెండు లక్షల పైన ఎంత నగదు ఉందో ఆ మొత్తాన్ని బ్యాంకులో చెల్లించి సంబంధిత రసీదును వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలి.

రుణమాఫీ వర్తించలేదు
దామెర్ల వెంకన్న, నడిగూడెం



బ్యాంకు ద్వారా రూ. 2.50 లక్షలు రుణం తీసుకున్నాను. మొత్తం రూ.2.66 లక్షలు కాగా 2 లక్షలకు పైగా ఉన్న రుణం మాఫీ కాదని తెలుసుకొని రెండో విడత రుణమాఫీ విడుదల కాకముందే రూ.51 వేలు, ఆ తర్వాత రూ.15000, మరోసారి రూ. 8000 మొత్తం రూ.74 వేలు బ్యాంకులో చెల్లించాను. ప్రస్తుతం నా పేరుపై రూ.1.92 లక్షలు మాత్రమే అప్పు ఉంది. అయినా రుణమాఫీ వర్తించలేదు.

రెండు నెలల సమయం దేనికి
కోమటిరెడ్డి రవీందర్, నోముల



ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ రూ.1.71 లక్షలు వర్తించింది బ్యాంకులో రూ.17 వేలు కట్టాలని చెబితే ఈ నెల 22న చెల్లించాను. ఇంతవరకు నా ఖాతా నుండి డెబిట్ కాలేదు.రుణమాఫీ వర్తించిన రైతులు వెంటనే రుణాలు తీసుకోవాలని ప్రభుత్వం చెబుతున్నా బ్యాంకులో మాత్రం రెండు నెలల సమయం పడుతుందని చెబుతున్నారు.నల్లగొండలో వివిధ బ్యాంకులలో కొత్త రుణాలు ఇస్తుంటే నకిరేకల్ బ్యాంకులలో ఎందుకు సాధ్యం కావడం లేదు.

'బీటీరోడ్డు చేసేవరకు పోరాటం ఆగదు'

నవతెలంగాణ-రామన్నపేట



మండలములోని మునిపంపుల గ్రామం నుండి లక్ష్మాపురం గ్రామం వరకు మట్టిను తారురోడ్డుగా మార్చే వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మునిపంపుల గ్రామంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు కొనసాగుతూనే ఉంటాయని ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం స్పష్టం చేశారు.రెండు గ్రామాల మధ్య రోడ్డు కోసం సిపిఐ ఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. దీక్షలో పార్టీ గ్రామ శాఖ నాయకులు, గ్రామ ప్రజలు దీక్షలో కూర్చున్నారు.ఈ సందర్భంగా బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ నిత్యం వందలాదిమంది నడిచే రోడ్డు పట్ల ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం తగదన్నారు. గుంతలమయంగా మారి బోటిమీదగూడం ప్రజలు, రైతులు, వృత్తిదారులు నడవలేని పరిస్థితి నెలకొన్నదన్నారు.మన ఊరు-మన ప్రణాళిక అంటూ గొప్పలు చెప్పిన గత ప్రభుత్వం, ప్రజాపాలన అంటూ ప్రచారఆర్భాటాలే తప్ప గ్రామాల సమస్యలపై పరిష్కార మార్గం చూపడంలేదన్నారు.సమస్య తీవ్రంగా ఉండి అనేక మంది ఇబ్బందులు పడుతున్నందున స్థానిక ఎంఎల్ఏ స్పందించి, రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదల చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్,నాయకులుఉంద్రాతి నర్సింహ, గునుగుంట్ల సత్యనారాయణ, జోగులశ్రీనివాస్, పులిపలుపుల నాగార్జున, తాళ్ళపల్లిజితేందర్, చంద్రశేఖర్, నోములరమేష్, జంపాల ఉమాపతి, తుర్కపల్లి నరేష్, పోగులఉపేందర్, బత్తిని సందీప్, ఉయ్యాల కిష్టయ్య, నాగయ్య పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో కాంగ్రెస్ యువనాయకుడు సంతోష్ తల్లి గండి కోట మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియజేశారు. మృతురాలు కుటుంబానికి అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండరాజు వెంకటేశ్వరరాజు, కూల నరసింహులు, దూసరి మురళీధర్, శ్రావణ్, సిహెచ్ కృష్ణయ్య, మహేందర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

నవతెలంగాణ-మర్రిగూడ

జాతీయ ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బులుగూరి నరసింహ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పనికి కేవలం రూ.70 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని,ఉపాధి హామీ పనికి 2 లక్షలా70 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ గోల్కొండ లింగయ్య, నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు ఎండి.జానిమియా, సిహెచ్‌ఊశయ్య,సీపీఐ మండల కార్యదర్శి భిక్షంరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,ఆ సంఘం మండల నాయకులు జక్కలి అంజయ్య, అబ్బనగోని యాదయ్య,అల్వాల నర్సింహ, వడ్డెమాను వెంకటయ్య జంగయ్య, లపంగిరవి, మేతరిలింగయ్య, జిల్లావెంకటయ్య, మాదగోని నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

డీపీఆర్‌ను ఆమోదించే వరకు పోరాటం ఆగదు

నవతెలంగాణ-మర్రిగూడ

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించే వరకు పోరాటం ఆగదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష నాలుగవ రోజుకు చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 2016లో జీవోఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అరటీఎంసీ చొప్పున 60 రోజులలో,30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి, లక్ష్మణాపురం, శివన్నగూడెంరిజర్వాయర్లు నింపి సాగునీరు అందించాలని నిర్ణయించిందన్నారు.రిజర్వాయర్ పనులు కొంత మేరకు జరిగిన కీలకమైన డీపీఆర్‌ను ఆమోదించలేదని పేర్కొన్నారు.అదేవిధంగా సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు తరహాలో మునుగోడు,దేవరకొండ ప్రాంత ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ ఆమోదింపజేసి,అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సీపీఐ(ఎం) దశలవారీగా పోరాటాలు నిర్వహించి ఆందోళనా కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు,మైల సత్తయ్య, కొట్టం యాదయ్య, నీలకంఠం యాదయ్య,లక్ష్మమ్మ, వెంకటమ్మ,గిరి,విష్ణు పాల్గొన్నారు.



ప్రభుత్వ వసతిగృహాల్లో మెనూ పాటించాలి

నవతెలంగాణ-గుండాల

ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం ఉదయం రాగి జావ,పాలు,అరటిపండ్లు,గుడ్లు సాయంత్రం చిరుధాన్యాలు,స్నాక్స్ మొదలైన పౌష్టికాహారం అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న కాస్మోటిక్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సీజనల్ వ్యాధులు,డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్న ప్రస్తుత తరుణంలో వసతిగృహం చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,దోమల నివారణ చర్యలు చేపట్టాలని,పని చేయని ఫ్యాన్లకు మరమ్మత్తులు చేసి,కిటికీలకు జాలీలు అమర్చాలని స్థానిక వార్డెన్ కిరణ్ కుమార్ ను కోరారు.గుండాల వసతిగృహం చుట్టూ ప్రహరీ గోడ లేక కోతులు,కుక్కల బెడద ఎక్కువైందన్నారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంటనే స్పందించి ప్రహరీ నిర్మాణానికి తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



అసౌకర్యాల నడుమ అంగన్వాడీ భవనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో అంగన్‌వాడీ భవనం అసౌకర్యాల నడుమ అధ్వానస్థితిలో ఉంది. 2009వ సంవత్సరంలో అంగన్వాడీ స్కూల్ భవనం మూడు లక్షలా 50 వేల రూపాయలతో నిర్మాణం జరిగిందని గ్రామస్తులు చెబుతున్నారు.అదే సంవత్సరంలో అంగన్వాడీస్కూల్ ప్రారంభం జరిగినప్పటికీ, అసౌకర్యాల నడుమ ఎనిమిది సంవత్సరాలపాటు స్కూల్ నడిచింది. అసౌకర్యాల కారణంగా అంగన్వాడీ స్కూల్ ప్రస్తుతం ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో నడుపుతున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు అధ్వానస్థితిలో ఉన్నాయి.అంగన్వాడీ సొంత భవనానికి ఆ స్కూల్‌కు కాంపౌండ్,విండోస్ ఏర్పాటు చేయాల్సి ఉంది.అంగన్వాడీ భవనం ప్రస్తుతం రేషన్‌డీలర్ బియ్యం పంపిణీకి వాడుకుంటున్నారు.అంగన్వాడీ సూపర్వైజర్ ఉమారాణి ఇటీవల అంగన్వాడీ టీచర్ అండాలుతో కలిసి స్కూల్ భవనాన్ని పరిశీలించారు.మిగిలిపోయిన పనుల కొరకు నిధులు కేటాయించాలని కోరుతూ ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తున్నట్టు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మునగాల



మండల పరిధిలోని మొద్దులు చెరువు సమీపంలో 65వ జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన మలిరెడ్డి శ్రీనివాసరావు తన స్వంత కారులో భార్యా, కూతురు, అల్లుడుతో కలిసి హైదరాబాద్ నుంచి తన స్వగ్రామం వెళ్ళుతుండగా మార్గమధ్యలో మొద్దుల చెర్వు స్టేజీ సమీపంలోకి రాగానే మూత్ర విసర్జన కొరకు కారు దిగుతున్నాడు. అదే సమయంలో విజయవాడ వైపు వెళ్ళుతున్న ఎంఎస్ 04ఇ0016 అను నెంబర్ గల ప్రయివేటు బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగా యాలైన ఆయన అక్కడి కక్కడే మృతి చెందారు. బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు న మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షునిగా జానకి రామాచారి

నవతెలంగాణ-చిలుకూరు

బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని చిలుకూరు మండల నూతనంగా ఎన్నికైన అక్కినపల్లి జానకి రామాచారి అన్నారు. శనివారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియమించిన సందర్భంగా చారి మాట్లాడుతూ 2029 అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇప్పటినుండే పార్టీని బలోపేతం చేస్తానన్నారు ప్రతి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తను సైనికుల తయారు చేస్తానన్నారు టిఆర్ఎస్ పార్టీ నియమ నియమా వాళ్ళకి కట్టుబడి ఉంటానన్నారు తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు ఆయన వెంట తాళ్లూరి శ్రీను మాతంగి నాగరాజు కుర్ర అచ్చయ్య ఎస్కే మౌలానా ధరావత్ సైదులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ కోతలపై పట్టింపేది ?

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో గత కొన్ని రోజులుగా వేలాపాల లేకుండా విద్యుత్ కోతలు విధించడం మూలంగా రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తిరుమలగిరి మండల పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పానగంటి నర్సింహా రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమలగిరి మండల ట్రాన్స్కో అధికారి నిర్లక్ష్యం మూలంగా గుండెపురి గ్రామంలో సిబ్బంది తమ ఇష్టానుసారంగా వ్యవరిస్తూ విద్యుత్ కోతను విధించడం మూలంగా రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గుండెపురి మాజీ ఉప సర్పంచ్ పెరుమాండ్ల జానీ, లకావత్ వీరు, బలికే నాగేష్ పాక మల్లేష్ పాల్గొన్నారు.

అంటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట

వర్షాకాలం దృష్ట్యా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక 21వ వార్డులో డెంగీ పాజిటివ్ వచ్చిన గృహాన్ని సందర్శించి తగిన జాగ్రత్తలు సూచించారు. దోమల ద్వారా మలేరియా, డెంగీ, చీకున్ గున్య, బోధకాలు, మెదడు వాపు వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండడం వలన ఆ నీటిలో దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతున్నాయన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని ఏరియాలో దోమల నివారణకు చర్యలు తుసుకున్నట్లు తెలిపారు. దోమల నివారణకు డ్రైనేజీలలో చేస్తున్న దోమల మందు టేమిఫోస్ స్ప్రేయింగ్ ను పరిశీలించారు. అయన వెంట మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్, ఇతర వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆడపిల్లలు చదువుల్లో ముందుండాలి

నవతెలంగాణ-మునగాల



ఆడ పిల్లలు చదువుల్లో ముందుండి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి షేక్ మీరా అన్నారు. శనివారం కస్తూరిభా గాంధీ పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలికలకు విద్యార్థిదశలో ఆలోచన విధానం-విద్యార్థి పాత్రపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు సమాజంలో ప్రతి విద్యార్థి ఆలోచన విధానంలో మా ర్పు రావాలని భవిష్యత్తు లక్ష్యం తో చదువుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు సమాజంలో ఉ న్నత స్థాయిలో ఉండే విధంగా భ విష్యత్తు కార్యాచరణ చేసుకోవాలన్నారు.కె జి. బి. వి ఎస్ ఓ సు నీత రాణి మాట్లాడుతూ పాఠశాల దశలో పిల్లలు తీసుకునే నిర్ణ యాలే వారి జీవితానికి పునాదు ల్లా ఉంటాయని తెలిపారు. మం చి స్నేహాలు మాత్రమే చేయాలని చేడు స్నేహాలకు దూరంగా ఉం డాలని మరియు పెద్దల పట్ల గౌ రవం ఉండాలని కోరారు.ఈ కార్య క్రమంలో బాల రక్ష భవన్ అధికారి శ్రీలక్ష్మి, కేజీబీవీ ఎస్ఓ సునీత రా ణి ఉపాధ్యాయురాలు జ్యోతి,విజయ,స్వాతి, నిర్మల,రేణుకా, బేగం ,రజిత,కవిత,మరియు బాల రక్ష భవన్ అధికారులు.మీరా, శ్రీ లక్ష్మి పాల్గొన్నారు.

పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

- ఎస్సై వీరశేఖర్

నవతెలంగాణ-త్రిపురారం

శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని, వారి విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్సై కైగూరి వీరశేఖర్ హెచ్చరించారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పోలీసుల విధి నిర్వహణలో భాగంగా వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఈనెల 22న సాయంత్రం త్రిపురారం బాబుసాయిపేట రహదారిలో రంగాఫుడ్స్ సమీపంలో ద్విచక్ర వాహనంపై మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామానికి చెందిన మణికంఠ జనార్దన్ తన తల్లి మలికంటి వెంకటమ్మ, ఏ.సైదమ్మ, మరో వ్యక్తితో కలిసి వస్తుండగా మద్యం సేవించారన్న అనుమానంతో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించేందుకు యత్నిస్తుండగా సహకరించలేదన్నారు.తాగిన మైకంలో పోలీసులతో గొడవపడి నానాబూతులు తిట్టి విధులకు ఆటంకం కలిగించారన్నారు. హెడ్‌కానిస్టేబుల్ బి.శ్రీనివాస్‌రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు.శనివారం మలికంటి జనార్దన్,వెంకటమ్మలను అదుపులోకి తీసుకొని మిర్యాలగూడ రెండవ అదనపు ప్రథమశ్రేణి న్యాయమూర్తి వద్ద హాజరుపరచగా వారిని జిల్లా కేంద్రంలోని కారాగారానికి తరలించారని తెలిపారు.



బేబీ మూన్ స్కూల్‌లో కృష్ణాష్టమి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో బేబి మూన్ స్కూల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ విజయలక్ష్మి లు మాట్లాడారు. మన సంస్కృతి సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కలిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు.

ఫెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో కృష్ణాష్టమి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఫెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేష ధారణలతో అలరించారు ఈ సందర్భంగా పాఠశాల డిసి ప్రకాష్ మరియు ప్రిన్సిపల్ శ్రీ మురుగన్ మాట్లా డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

నవతెలంగాణ-తిరుమలగిరి

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం అవుతాయని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ రఘువీర్ రెడ్డి అన్నారు. శనివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్లో విద్యార్థులకు డ్రగ్స్ ప్రాణాంతకం.. గంజాయి వినియోగిస్తే జీవితం నాశనం అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రఘువీర్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులుజానయ్య, సోమ సుందర్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన మద్యం ధ్వంసం

నవతెలంగాణ-మద్దిరాల

గత ఎన్నికల సమయంలో బెల్ట్ షాపులలో అక్రమంగా నిలువ చేసిన మద్యం బాటిళ్లను ఎక్సైజ్ శాఖ, ఆధ్వర్యంలో సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఉంచిన మద్యం బాటిళ్లను శనివారం ఎక్సైజ్ జిల్లా ఎస్పీ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు.ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మల్లయ్య,ఎస్సై మెతుకు వీరన్న పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, 97 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనతి కాలంలోనే లక్షలాది మందికి రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చారి తాసిల్దార్ షేక్ జాన్ మహమ్మద్, మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్, పేరాల వీరేష్ , పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నార్కట్‌పల్లిలో మండల వ్యవసాయ అధికారికి తెలంగాణ రైతు సంఘం, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. బ్యాంక్ అధికారులు మా చేతిలో ఏమి లేదనీ, వ్యవసాయ అధికారులను అడగాలని రైతులను రోజు తిప్పుకుంటున్నారనీ చెప్పారు. ప్రస్తుతం ఇప్పుడు వ్యవసాయ సీజన్ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా తక్షణమే రుణమాఫీని రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్, దండు రవి, అర్ధం శ్రీను,అంతటి సత్యనారాయణ,రైతులు పాల్గొన్నారు,

పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రే చేయాలి
- డోర్ టూ డోర్ ఫీవర్ సర్వేలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనాలి
- గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సక్రమంగా నిర్వహించాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



పారిశుద్ధ్యం పనులు సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ జడ్పీ సిఈఓ అప్పారావుతో కలిసి ఎంపిడిఓ, ఎంపిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండ పంచాయతీ కార్యదర్శులు భాద్యత వహించాలని, గ్రామాలలో యాంటీ లార్వా స్ప్రే, ఫాగ్గింగ్ చేసే విధంగా చూడాలని ఎంపిఓ, ఎంపిడిఓ లకు కలెక్టర్ సూచించారు. ఫాగింగ్ యంత్రాలకు ఏమైనా మరమ్మతులు ఉంటే చేపించి వాటిని వినియోగంలోకి తీసుకునిరావాలని, పెద్ద గ్రామ పంచాయతీలలో లేకపోతే వాటిని కొనుగోలు చేయాలని సూచించారు.డోర్ టూ డోర్ ఫీవర్ సర్వేలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనాలని, పంచాయతీ కార్యదర్శులు డి ఎస్ ఆర్ సక్రమంగా చేసే విధంగా ఎంపిఓలు చూడాలని, డిఎంఎఫ్ టి ద్వారా అడ్వాన్స్ తీసుకున్న గ్రామ పంచాయతీలు తిరిగి చెల్లించాలని, ఉపాధి హామీ పనులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలో, వార్డుల విభజనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.యల్.పి.ఓ.నారాయణ రెడ్డి,ఎం. పిడిఓలు, ఎంపిఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషాధారణలను ధరించి ప్రదర్శించారు. నాగార్జున ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఇటీవల కురిసిన వర్షాలకు శిథిలావస్థకు చేరిన పెంకుటిండ్లు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన కొరుటూరి సత్తమ్మ పెంకటిండ్లు శిథిలావస్థకు చేరి శుక్రవారం రాత్రి నేలమట్టమైందని బాధితులు తెలిపారు. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు.సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితురాలు వాపోయారు. నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరారు.

అరుట్ల రామచంద్రారెడ్డి వర్ధంతి సభ కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఈనెల 26వ తేదీన అరుట్ల రామచంద్రారెడ్డి 39వ వర్ధంతిసభను విజయవంతం కోరుతూ మండలంలోని కొలనుపాక గ్రామంలో శనివారం సీపీఐ నాయకులు కరపత్రం విడుదల చేశారు.అనంతరం పార్టీ సీనియర్ నాయకులు పోతు ప్రవీణ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేశ్, చిరంజీవి, మహేందర్ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

అర్హులైన ప్రతి రైతు రుణమాఫీ పొందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ మహారాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక తహసీల్దార్‌కు ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, కోశాధికారి నరేందర్ మహారాజు, సహాయ కార్యదర్శి సండ్ల స్వామి మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-మోత్కూర్

కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా చిన్నారులు గోపికల వేషంలో చిన్ని కృష్ణ వేషాధారణలతో అలంకరించుకున్నారు చిన్నారులు తమ బుడిబుడి అడుగులతో నృత్యాలు చేశారు అనంతరం ఉట్టి కొట్టారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసే రెవెన్యూ చట్టం తేవడం గొప్ప విషయం

- ఎమ్మెల్సీ చింతపండు నవీన్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి ప్రజలకు మేలు చేసే మంచి రెవెన్యూ విధానం తేవడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇది గొప్ప నిర్ణయమని శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు 2024 ముసాయిదాపై రైతులు, అడ్వకేట్లు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులతో చర్చా కార్యక్రమం నిర్వహించగా , ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి మంచి రెవెన్యూ విధానం తేవడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇది గొప్ప నిర్ణయమన్నారు. ఈరోజు మీరు అందించే సూచనలు ప్రభుత్వానికి చేరవేస్తామన్నారు.హక్కుల రికార్డు బిల్లు -2024 ప్రజల అభిప్రాయాలను సేకరించి, చట్ట రూపంలో అమలు చేసే ప్రక్రియ గొప్పదని అన్నారు. ఇది ప్రజల ఓటు రూపంలో జరుగుతున్న అభిప్రాయమని, ప్రజలు రెవెన్యూ వ్యవస్థపై తమ అభిప్రాయం తెలియజేస్తున్నారని అన్నారు. ధరణిపై రకరకాల సమస్యలు ఉన్నాయని, ధరణి ద్వారా రెవెన్యూ వ్యవస్థ చిన్నాభిన్నమైందని, దీనిని సరిచేయాలని, ఎక్కువ నష్టం కలగకుండా అందరికీ న్యాయం చేయాలనేదే ప్రభుత్వ నిర్ణయమని, ప్రజల అభిప్రాయాలను చట్ట రూపంలో మార్చాలనేది ప్రభుత్వం ఆలోచన అని, ఇది ప్రజా ప్రభుత్వమన్నారు.రిటైర్డ్ తహసీల్దార్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి, రక్షిత కౌలుదార్ చట్టం, సీలింగ్ యాక్ట్ తదితరచట్టాలు గతంలో వచ్చాయి. 1989 తరువాత ఫోటో, ఐడి, పాస్ బుక్, సాదా బైనామాను రెగ్యులర్ చేసే విధానాలు, 2020 లో ధరణి వచ్చింది. ధరణి వచ్చిన తర్వాత గ్రామాలలో గ్రామసభలు జరగలేదు. తద్వారా అనేక అవకతవకలు జరిగాయన్నారు.ధరణిలో రూల్స్ అమలుచేయబడలేదన్నారు. కలెక్టర్ మీద, ఆన్లైన్ మీద ఆధారపడడం జరిగిందన్నారు. ధరణి లోని లోపాల సవరణకు కొత్త యాక్ట్ లో రూల్స్ ఫ్రేమ్ చేస్తే బాగుంటుందన్నారు.రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సురేష్ పొద్దారి రైతుల మేలు కోసం వచ్చే చట్టాలు క్రింది నుండి, ప్రజల నుండి రావాలి. ప్రజలకనుగుణంగా చట్టాలు రావాలన్నారు.తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ
భూ సమస్యల అప్పీల కోసం 30 రోజుల గడువు సరిపోదని, గడువు పెంచాలన్నారు. భూ సమస్యలపై గ్రామాలలో అభిప్రాయ సేకరణ జరగాలన్నారు. భూ సమస్యలపై కఠినశిక్షలకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు ఏశాల అశోక్, బట్టు రామచంద్రయ్య నాలుగు సంవత్సరాలలోనే ఆర్ఓఆర్ -20206 చట్టం చాలా అధ్వానంగా మారిందన్నారు.ఇందుకు కారణాలు వెతకాలన్నారు. కొత్త చట్టంలో పేదవాడికి, భూమి కలిగిన వాడికి న్యాయం చేయాలి. రైతుకు అన్యాయం జరిగితే చెప్పుకునే వ్యవస్థ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ కే.గంగాధర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్‌రెడ్డి కొత్త చట్టంలో పొందుపరిచిన అంశాలను వివరించారు.

ఆస్పత్రులు పాఠశాలల అభివృద్ధిలో..

రైస్‌మిల్లర్లు భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్
- రోటరీ ఇన్నర్ వీల్ క్లబ్‌ల కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలోనే రైస్ ఇండస్ట్రీస్‌కు మిర్యాలగూడ గుండెకాయలాంటిదని, రైస్ మిల్లర్లు తమ ఆదాయంలో ఒక శాతం ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులకు అందజేసి మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) కోరారు.శుక్రవారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవి గ్రాండ్‌హోటల్ కాన్ఫరెన్స్‌హాలులో రోటరీ, ఇన్నర్ వీల్‌క్లబ్ ల 2024-25 నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, రైస్ మిల్లర్లు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు, ఆస్పత్రులకు చేయూతను అందించాలని, పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం, పేదల సంపూర్ణ ఆరోగ్యం కోసం దాతలుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చాలామంది రైస్ మిల్లర్లు ముందుకొచ్చి మిర్యాలగూడ అభివృద్ధి విషయంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రకటించారు.రోటరీ క్లబ్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్ టి.రాజశేఖర్ రెడ్డి ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల సేవలు అందిస్తున్న ఏకైక సంస్థ రోటరీ క్లబ్ అని అన్నారు. పోలియో రహిత ప్రపంచం ఏర్పాటుకు రోటరీ క్లబ్ సంస్థ రూ.18 వేల కోట్లు ఖర్చు చేసి సేవలందిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సేవలు అందించాలన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ మాట్లాడుతూ పేద ప్రజలను అవసరమైన సేవలు అందించేందుకు రోటరీ క్లబ్ ముందుండాలన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, కీర్తి రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ పార్ట్ నర్ రేపాల అంతయ్య రోటరీ క్లబ్ అధ్యక్షులుగా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలుగా రేపాల అనంతలక్ష్మి, ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు, రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ లీడర్లు రేపాల అంతయ్య అనంతలక్ష్మి లకు ఘనంగా



సన్మానించారు. ప్రధాన కార్యదర్శిగా చార్టర్ అకౌంటెంట్ యారాగొర్ల నరేందర్, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా యారాగొర్ల మౌనిక, వీరితోపాటు కార్యవర్గం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.ఈ రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఎం.సుమిత్రా కుమార్, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూదన్, జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య,అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ కార్యదర్శి వెంకటరమణ చౌదరి (బాబీ,) మాజీ అధ్యక్షులు మంచుకొండ వెంకటేశ్వర్లు, రాయపూడి భవాని, ఉమా శేఖర్, రంగా హరినాథ్ రంగా రంజిత్, కర్నాటి లక్ష్మీనారాయణ, గుడిపాటి నవీన్, రాజేందర్ (కిరాణం),చార్టర్ అకౌంటెంట్ గౌరు దయాకర్ సీతా కుమారి, సుబ్రహ్మణ్యం, రాయపూడి లవ కుమార్, చిల్లంచర్ల శ్రీనివాస్, కుకడపు రామ్మూర్తి, కీర్తి రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం రేపాల పురుషోత్తం, రేపాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుంటా :మహర్షి రైస్ ఇండస్ట్రీస్ గుడిపాటి శ్రీనివాస్

మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) పిలుపు మేరకు ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుంటామని, మహర్షి రైస్ ఇండస్ట్రీస్ చైర్మన్ గుడిపాటి శ్రీనివాస్, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు గుడిపాటి అనిత ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి ఉన్నత చదువుల కోసం తమ వంతు ఆర్థిక సహాయసహకారాలు అందిస్తామని శ్రీనివాస్ అనితలు పేర్కొన్నారు.

ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో చేపట్టిన రైతు రుణమాఫీని ఏకకాలంలో చేపట్టాలని రైతు సంఘం నాయకులు సముద్రాలకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పండించిన పంటకు 500 బోనస్ వెంటనే రైతుకు న్యాయం చేకూరేలా ప్రభుత్వం ప్రకటించాలన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే నేనావత్‌బాలునాయక్



నవతెలంగాణ-దేవరకొండ

మౌలిక సదుపాయాలు గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులకు సూచించారు.శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గంలోని నేరేడుగొమ్ముదేవరకొండ, డిండి మండలాల ఎంపీడీవోలు, ఆయా మండలాల గ్రామ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో మురుగునీరు రోడ్డుపైకి రాకుండా, మురుగుకాల్వల్లో మురుగునీరు సక్రమంగా పారేలా గ్రామ పారిశుధ్యసిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.రోడ్ల ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి,శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.దోమలనివారణ కోసం ఫాగింగ్ చేపట్టాలని ఆదేశించారు.కురుస్తున్న వర్షాలకారణంగా దోమలు, అంటు వ్యాధులు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో ప్రత్యేకపారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు.ప్లాస్టిక్ నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ప్రజలు సహకరిస్తే ఆరోగ్య దేవరకొండ సాకారం చేసి చూపిస్తానన్నారు.పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.మండల స్థాయి అధికారులు కార్యదర్శులతో కలిసి సమావేశం నిర్వహించి,గ్రామాల పురోగతిపై దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, ఎంపీడీవోలు నీలిమ, డానియల్, ప్రవీణ్ శ్రీధర్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి లేని సమాజాన్ని నిర్మిద్దాం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రతి ఒక్కరం చేయి చేయి కలిపి గంజాయి లేని సమాజాన్ని నిర్మిద్దామని డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, ఎంపీడీవో రాంరెడ్డిలు అన్నారు. శనివారం గంజాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది మహిళాసంఘాల నాయకులతో కలిసి స్థానిక చౌరస్తాసెంటర్ రహదారిపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గజాయికి దూరంగా ఉండాలని గంజాయి వలన సమాజంలో యువత పెడదోవ పట్టి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు.గంజాయి మత్తులో అనేక అత్యాచారాలు, హత్యలు, దాడులు జరుగుతున్నాయన్నారు.నేను గంజాయి వాడను అనే నినాదంతో మనమందరం ముందుకు సాగుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సీవీఎస్.రావు, ఏపీవో రామచంద్రనాయక్, ఈసీ రాజు, ఏపీఎం శ్రీనివాసులు, టీఏ లింగయ్య, వినోద్, ఫీల్డ్‌అసిస్టెంట్లు సత్యనారాయణ, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో తాగునీటి వసతి కల్పించాలి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణ శివారులో పెంచికల్‌పహాడ్‌లో గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ బాలికల కళాశాలలో తాగునీటి వసతి కల్పించాలని అధికారులకు సూచించారు. శుక్రవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ బాలికల కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. తాగునీటి వసతి తీవ్రంగా ఉందని విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి 3 రోజులలో నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట లచ్చీరాంనాయక్, రాంసింగ్‌నాయక్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులకు, ఎన్‌సీసీ పదో బెటాలియన్ వరంగల్ కమాండింగ్ ఆఫీసర్, కల్నల్ ఎస్ సెంథిల్ రామదురై,ఎన్‌సీసీ కమాండ్ వార్షిక శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఉపాధ్యాయులనుద్దేశించి కల్నల్ అజయానంద ఖండూరి మాట్లాడుతూ ఆలేరు పాఠశాలలో ఎన్‌సీసీ చాలా పేరుపొందిందని, దీనికి ఎన్‌సీసీ అధికారితో పాటు ఈ పాఠశాల ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమన్నారు. ఆలేరు ఎన్‌సీసీ విద్యార్థులకు బెటాలియన్ లో మంచి పేరు ఉందని, దానికి కృషి చేస్తున్న ఎన్సిసి అధికారి, పాఠశాల ఉపాధ్యాయులని తెలిపారు. విద్యార్థులను ఎన్సీసీలో చేరేలా ప్రోత్సహించాలని, తద్వారా పరోక్షంగా దేశ రక్షణలో పాలుపంచుకోవాలనిఉపాధ్యాయులను కోరారు. దేశవ్యాప్తంగా ఎన్‌సీసీలో చేరేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహం చూపుతున్నారని, వారికి ఎన్సీసీ ద్వారా పై చదువులతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో కూడా అద్భుతమైన భవిష్యత్ ఉంటుందన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కమాండింగ్ అధికారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మంజుల, ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణరెడ్డి, నరేంద్రస్వామి, బి.సైదులు, పరమేశ్, జె .సైదులు, మేఘరాజు, సత్యనారాయణ, శంకర్‌రెడ్డి, శ్రీధర్, హేమలత, సుజారాణి, రోహిణి, జ్ఞానప్రసూన, కవిత తదితరులు కాడేట్లు అఖిల, మానస, వినీల్, లాల్‌సింగ్ పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శనివారం, కాటమయ్య బోనాలను మహిళలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కాటమయ్య స్వామి బోనాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు.ప్రతి ఏడాది శ్రావణ మాసంలో గ్రామంలో గౌడ కులస్తులు కాటమయ్యకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.అనంతరం కంఠమహేశ్వర ఆలయంలో బోనాలను సమర్పించారు.ఈ వేడుకల్లో గౌడ కులస్తులు భారీసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా జాగృతి కళాశాలలో గ్రాడ్యుయేషన్‌డే

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో 2021- 2024 బ్యాచ్ డిగ్రీ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ మాజీ వైస్‌చాన్సలర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి టీకేఆర్ కళాశాల డైరెక్టర్ జే.వరప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా డిగ్రీ పాసైన విద్యార్థులకు ఇంకా బాధ్యత పెరిగిందని తెలిపారు. యూనివర్సిటీస్థాయిలో ఎటువంటి నూతనకోర్సులను ప్రతిపాదించిన మొట్టమొదటగా జాగృతి డిగ్రీ పీజీ కళాశాల ముందుకు రావడం సంతోషం కలిగించిందన్నారు.ఆ ప్రభావం విద్యార్థుల్లో కనిపిస్తుందన్నారు విద్యార్థులంతా భవిష్యత్తులో అత్యుత్తమ స్థాయిని చేరుకునేందుకు స్ఫూర్తినిస్తుందనిన్నారు.ఉజ్వల భవిష్యత్‌కు మీరందరూ సన్నద్ధం కావాలన్నారు ఎదురయ్యే ప్రతి ఓటమి విజయతీరాలకు చేరుస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బొజ్జ సూరనారాయణరెడ్డి, కళాశాల కరస్పాండెంట్ సింగనబోయిన మల్లేశం,కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్‌రెడ్డి అకాడమీ కోఆర్డినేటర్ సిహెచ్.నవీన్ అధ్యాపకులు శ్రీధర్, బాలేశ్వర్, ఎల్మారెడ్డి, బసవరాజు ,వేణురెడ్డి,సుధాకిషోరి, వెంకటరమణ, శ్రీనివాస్, వెంకటేష్, ఉపేందర్‌రెడ్డి, సాయిరాం, మహేష్, శైలేష్ ,శ్రావణి,రాజు, సోని ,జ్యోతి, బాలరాజు, నవీన్ అన్వర్‌పాషా, శంకర్ పాల్గొన్నారు.

లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-రామన్నపేట

కోల్‌కత్తా ప్రయివేట్ వైద్య కళాశాల ఆర్జీకర్ మెడికల్ కళాశాలలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ మౌమితను అత్యంత పైశాచికంగా అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం ఆధ్వర్యంలో మౌమితకు సంఘీభావంగా విద్యార్థులతో కలిసి ఆమెకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలు ఇంట్లో గాని, బయటగాని తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలకు సూచించారు.టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ సభ్య సమాజం తల దించుకునేలా డాక్టర్ మౌమిత పై హత్యాచారం చేసిన వారిలో పెద్దల హస్తం ఉన్నట్టు, ఆ హాస్పిటల్లో అనైతిక కార్యకలాపాలతో పాటు అనధికార ఆర్గాన్ వ్యాపారం, సెక్స్ రాకెట్ సైతం జరుగుతున్నట్టుగా దేశవ్యాప్త ఆరోపణలు వస్తున్నాయన్నారు.ఈ అరాచకాలను ప్రశ్నించినందుకే డాక్టర్ మౌమిత ను అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసినట్టు మొత్తం దేశం భావిస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తెలుగు యువత మండల నాయకులు పోచబోయిన మల్లేష్,టీఎస్ఎస్ఎఫ్ నాయకులు కురుమ మహేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'మంత్రివర్గ విస్తరణలో తీన్మార్ మల్లన్నకు అవకాశం కల్పించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో తీన్మార్ మల్లన్నకు అవకాశం కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కోరారు.శనివారం స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయన్నారు.బీసీలకు సముచితస్థానం కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో నిత్యం బీసీ సమస్యలపై గళంవిప్పుతూ బీసీలను అణగారిన కులాలుగా చూస్తున్న వాళ్లను భరతం పడుతూ బీసీ సమస్యలే తన సమస్యలుగా బీసీల అభివృద్ధి తన సంక్షేమంగా భావించే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు నూతనంగా ఏర్పాటు చేసే మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించి బీసీల గొంతుకకు సముచితస్థానం ఇచ్చి గౌరవించాలన్నారు.ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ కూడా నిత్యం బీసీ సమస్యలపైనే బీసీలు ఎదుర్కొంటున్న స్థానికసంస్థల ఎన్నికల్లో చట్టసభలలో విద్యా ఉద్యోగరాజకీయ రంగాల్లో బీసీలు ముందుండాలన్నారు.నిత్యం ప్రశ్నించే గొంతుకను గౌరవించి బీసీల తరపున తీన్మార్ మల్లన్న మంత్రి వర్గంలోకి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయించు నర్సింహ, చిలకల మురళి యాదవ్, ఎర్రవెల్లి గంగాధర్, మహేశ్వరపు నరేష్, శైలేందర్ పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) జిల్లా అధ్యక్షుడు పోతుగంటి కాశీ అన్నారు.శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందచేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరారు.వసతిగృహాల్లో మెస్ కాస్మోటిక్ మంజూరు చేయాలని, సంక్షేమ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.యూనివర్సిటీల అభివృద్ధి కొరకు యూనివర్సిటీ అధిక గ్రాండ్స్ మంజూరు చేసి ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలని కోరారు.గురుకులాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు.ఖాళీగా ఉన్న నాటి టీచింగ్, ఎంఈఓ డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.నిరుద్యోగఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని, కలకత్తాలో విద్యార్థినీపై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి వస్కుల భరత్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమ్మానియేల్, నాయకులు మహేందర్, శంకర్, ప్రణయ్, నాని తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో శ్రీ కృష్ణా జన్మాష్టమిని పురస్కరించుకొని శనివారం వేడుకలు ఘనంగా జరిపారు. ఆ పాఠశాల కరెస్పాండంట్ మారుతీ అమరేందర్‌రెడ్డి, శ్రీ క్రిష్ణుడి విగ్రహమూర్తికి పూజ కార్యక్రమం నిర్వహించి, అటుకుల ప్రసాదాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీ కృషుడు, గోపికల వేషధారణలో అలంకరించుకొని అందర్ని అలరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి ముఖ్యంగా యువతకు భగవత్గీత సారం తెలియాలన్నారు. సాయంత్రం సమయంలో ఉట్టి కొట్టడం కార్యక్రమం నిర్వహించి ఆటాపాటలతో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, కట్టా అనిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అనారోగ్యం బారినపడి ప్రైవేట్ ఆస్పత్రిలో గుండె చికిత్స పొందుతున్న చిన్ననాటి స్నేహితుడు ఎండి ఆజం ఖాన్‌కు నలంద పాఠశాల 2002-03 పదవ తరగతి విద్యార్థులు. శనివారం ఆసుపత్రిలో పరామర్శించి 45 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమలో గుంటోజు. రమేష్, ప్రతికంఠం, ప్రేమచందర్, రాజు, చిలక శ్రీను, శిరిగమల్ల రాజు, సతీష్ బొబ్బలి మధు, రాము పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని పీఏసీఎస్‌లలో రైతులకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని ఏవో సైదానాయక్ అన్నారు. శనివారం మండలంలోని పీఏసీఎస్‌లను ఆయన సందర్శించి మాట్లాడారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియా కోసం దగ్గరలో ఉన్న సొసైటీలను సంప్రదించాలన్నారు.యూరియాను ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని సొసైటీ సీఈవోలను ఆదేశించారు. రైతులు అవసరాల మేరకు మాత్రమే యూరియాను వినియోగించుకోవాలని కోరారు.

సెమ్స్ ఒలంపియాడ్‌లో ఠాగూర్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్ర సెమ్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో చిట్యాల పట్టణానికి చెందిన ఠాగూర్ విద్యాలయం పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ఒలంపియాడ్ సంస్థ అందజేసిన బహుమతులను పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ శనివారం నాడు పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు జరిగిన పోటీ పరీక్షలలో పాఠశాలకు చెందిన పొట్లపల్లి సాయి యశ్వంత్, పి గాయత్రి రాష్ట్రస్థాయిలో నాలుగు, ఎనిమిదవ ర్యాంకులు సాధించారు. అలాగే ఏ సిద్ధార్థ, ఎం డి ఆదీభ, ఏ తేజశ్రీ, బి వెన్నల లు జోనల్ స్థాయిలో ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సన్‌షైన్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి

నవతెలంగాణ-చండూరు

స్థానిక సన్‌షైన్ హైస్కూల్‌లో కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ కోడి వెంకన్న ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల విద్యార్థులు గోపిక శ్రీకృష్ణుని వేషధారణతో నృత్య ప్రదర్శనలు మరియు కోలాటాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలను అందరూ కలిసి జరుపుకోవడం, ఉట్లు కొట్టడం వంటి కార్యక్రమాలతో విద్యార్థినీ విద్యార్థులకు పండుగ విశిష్టతను తెలియజేయడం వలన వారిలో సృజనాత్మకతను వెలికి తీయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు చేయడం పట్ల హర్షం

నవతెలంగాణ మునుగోడు

మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని సానబండ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నాదని ఆ గ్రామ ప్రజలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి జెసిబితో గుంతలను పూడ్చివేసేందుకు టిప్పర్‌తో మట్టిని పోయించి జెసిపితో సదువును చేయించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు సమస్య పరిష్కారం కోసం కృషిచేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, కాంగ్రెస్ మండల నాయకులు మార్నేని గ్రాగోర్, రాజు, సాన బండ ప్రజలు తదితరులు ఉన్నారు.

ఎస్ఎస్ఆర్ హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి

నవతెలంగాణ-మునుగోడు

మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల విద్యార్థులు రాధాకృష్ణుడు , గోపికల వేషధారణలో ఉట్టి కొడుతూ, పిల్లనగ్రోవి ఊదుతూ విద్యార్థులు సందడి చేశారు. తమ పిల్లలను వేషధారణలను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఎం బిక్షం గౌడ్ , కరస్పాండెంట్ అనురాధ, ఉపాధ్యాయులు, నరసింహ, సాగర్ ఉపాధ్యాయురాలు వల్లి, రమ్య, కళ్యాణి, ఝాన్సీ, శమ్య, మౌనిక తదితరులు ఉన్నారు.

'గంజాయి సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతాం'

నవతెలంగాణ-చండూరు

మండలంలో గంజాయి రవాణా, సేవించేవారి పేరు తమకు చెప్పినట్లయితే, మత్తు పదార్థాలపై సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని చండూరు ఎస్సై వెంకన్న తెలిపారు. శనివారం స్థానిక జడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థి విద్యార్థులకు గంజాయిపై అవగాహన కల్పించారు. మండలంలోని ప్రతి గ్రామంలో గంజాయి సమాచారం ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు సమాచారం అందించాలన్నారు. యువత మత్తు పదార్థాలు దూరంగా ఉండి, భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం,సుధీర్ బాబు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

అర్హులైన రైతులందరికి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని బీ జె పి మండల అధ్యక్షులు జమ్ము రమేష్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అబద్దపు హామీలతో గద్దె కెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పి 30% మందికి మాత్రమే రుణమాఫీ చేసి అందరికి చెశామని మోసం చేస్తుందని అన్నారు. దాదాపు ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్న రైతు భరోసా జాడే లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన వారందరికీ రుణమాఫీ చేసి, రైతు భరోసా ను అమలు చేయాలని లేని పక్షం లో రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెబుతారని అన్నారు.శనివారం బీ జె పి పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో బీ జె పి నాయకులు అల్లి రాములు, తోట వినోద్, సురేష్ రెడ్డి,వెంకన్న, సయ్యద్,నిమ్మల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకులాన్ని సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

గురుకుల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చేరువయ్యేలా చూడాలని ఎస్టీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ అన్నారు. శనివారం మండలంలోని అవంతీపురం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలను అయన సందర్శించి పాఠశాల, కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై విద్యార్థులతో చర్చించారు. పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయులు హాజరు కాకుండా ఉండడం తోపాటు రికార్డ్ మెయింటెనెన్స్ లోపం ఉండడం పట్ల ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్ తీరుపై అయన అసహనం వ్యక్తం చేశారు. అనంతరం డైనింగ్‌హాల్‌ను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస మెనూ పాటించకుండా నాసిరకం భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తప్పనిసరిగా మెనూ పాటించాలని, మరోసారి తనిఖీలు చేపట్టే సందర్భంలో ఇలాంటి సమన్యలు తలెత్తుతే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. దీంతోపాటు నాసిరకపు కూరగాయలను పంపిణి చేస్తున్న విషయంపై ఆయన ఆరా తీసి జేసీకి రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు.గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు పునరావృతం కావొద్దని ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో రాణించాలని తెలిపారు.ఆయన వెంట ఆర్‌సీవో అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

'మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలి'

నవతెలంగాణ-కేతపల్లి

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శనివారం హైదరాబాదులో సెప్టెంబర్ 1తారీకున మాదిగల మేలుకొలుపు యాత్ర ప్రారంభ వాల్ పోస్టర్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో విడుదల చేశారు.. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు గుర్రం కోటేష్ మాదిగ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్. మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్. మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు దేవరకొండ నరేష్. జేఏసీ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు జోగు గణేష్. మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు చిలుక సంతోష్ శ్రీరామ్ పాల్గొన్నారు.

బైక్‌ను లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిట్యాల

బైక్, లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిర్ణముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి కృష్ణయ్య(55) రామన్నపేట నుండి చిట్యాలకు బైక్‌పై వస్తుండగా శనివారం ఉదయం 11 గంటల 40 నిమిషాలకు ఐడియల్ ఫ్యాక్టరీ వద్ద బైకును వెనుక వైపు నుండి లారీ ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. మృతుని కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగయ్య తెలిపారు.



జెఎంజె హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి

నవతెలంగాణ-శాలిగౌరారం

మండల కేంద్రంలోని జెఎంజె హైస్కూల్ లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చిన్ని కృష్ణుని, గోపికల వేషాధరణ చేసి పలువురుని ఆకర్శించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ పంతంగి జానయ్య, ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య, ఉపాధ్యాయులు శివశంకర్, అబ్దుల్ సలాం, ఖాజా, యాదయ్య, లక్ష్మణ్, వెంకటమ్మ, సువర్ణ, నాగలక్ష్మి, సత్యవతి, పవిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ కిడ్స్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ అయ్యప్ప గుడి దగ్గర గల ఆర్ఎస్ కిడ్స్ స్కూల్ పాఠశాలలో కరస్పాండెంట్ సంటి సురేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పండుగల్లో కృష్ణాష్టమి వేడుకలు ఒకటన్నారు.విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషాధరణలో కృష్ణాష్టమి పండుగ వాతావరణాన్ని కల్పించే విధంగా పాఠశాలలో విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణతో, ఆటాపాటలతో గోపిక,కృష్ణ వేస్తూ విద్యార్థులచే ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ఉన్నతవిద్యతో పాటు విద్యార్థులకు డ్రాయింగ్, చెస్, కరాటే, డాన్స్ కల్చరల్ యాక్టివిటీస్‌తో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను మా పాఠశాల అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ వెంకట్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సరిత, దేవి, రోజా, అనిత,నాగేశ్వరి, శకుంతల, ఫర్హీన, సమీనా, అను పల్లవి, అవినాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లయ్యనాయక్ ఆత్మీయ సన్మానసభకు భారీగా తరలిరావాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ఇటీవల రాష్ట్ర షెడ్యూల్ ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా తేజావత్ బెల్లయ్యనాయక్ నియామకం అవడం పట్ల ఈనెల 26న నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద గల అంబేద్కర్ భవనంలో బెల్లయ్యనాయక్‌కు నిర్వహించే ఆత్మీయ సన్మానసభకు మేధావులు, నాయకులు, గిరిజన ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సిద్ధునాయక్ అన్నారు.శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఈ సన్మానసభకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, కుందూరు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నందున ప్రతి ఒక్కరూ భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అయన వెంట ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు కందాటి చంద్రారెడ్డి

నవతెలంగాన-చిట్యాల

నల్లగొండ జిల్లా బిజెపి ఆఫీసులో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ,జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్న చిట్యాల మున్సిపాలిటీ చెందిన కాంగ్రెస్ నాయకులు కందాటి చందా రెడ్డి ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కంబాలపల్లి సతీష్ సీనియర్ నాయకులు చికిలమెట్ల అశోక్ భానుక ఉదేసేన కోరబోయిన లింగస్వామి పొలిమేర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌గ్రోవ్ విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాన-చిట్యాల

వెస్ట్ బెంగాల్‌లో మహిళ డాక్టర్‌పై జరిగిన అఘాయిత్యానికి నిరసనగా స్థానిక చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు సరైన న్యాయం జరగాలంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని కఠిన చట్టాలు తీసుకురావాలని నినాదాలు చేసుకుంటూ చిట్యాల వీధిలలో ర్యాలీ నిర్వహించారు .అనంతరం కనకదుర్గ సెంటర్లో మహిళలపై జరుగుతున్న అరాచకాలను ఎలా అడ్డుకోవాలో నాటక రూపంలో ప్రజలకు తెలిసే విధంగా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.